ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 24TH JULY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 128 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 24 జూలై 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :128 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సాధ్యమైనంత త్వరగా ఉద్యమకారుల గుర్తింపు

**కమిటీ చైర్మన్ కె. కేశవరావు వెల్లడి**

హైదరాబాద్,జూలై23: తెలంగాణ ఉద్యమకారులను సాధ్యమైనంత త్వరగా గుర్తించి.. రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని ఆ గుర్తింపు కమిటీ చైర్మన్ కె. కేశవరావు వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. 16 రోజులు వివిధ సంఘాలతో చర్చించామని

➤ మిగతా 2వ పేజిలో..

# గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ

- గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది బలి
- పేరు మార్చుకుని పరీక్షల కాంట్రాక్ట్ పొందింది
- గ్లోబరీనా తప్పిదాలకు కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి
- ధర్మేంద్ర రాజీనామాను బిఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయదు
- బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే
- సర్ ప్రక్రియలో ఎస్సీఎస్టీ, ఓట్లు తొలగించే కుట్ర
- అందుకే అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం
- ఓటు లేకపోతే పథకాలు పోతాయని హెచ్చరిక
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జులై 23: గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఆరోపించారు. గురువారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ



పేరు మార్చుకొని పరీక్షల కాంట్రాక్టు పొందిందని వ్యాఖ్యానించారు. వీటి ఆధారంగానే నీట్ కుంభకోణం జరిగిందన్నారు. గ్లోబరీనా తప్పిదాలపై కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత కేటీఆర్, బీజేపీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో

➤ మిగతా 2వ పేజిలో..



## ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం

- అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష
- కార్యాచరణతో ముందుకు సాగాలని సూచన

సిద్దిపేట,జూలై23 ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. దీనినుంచి బయటపడేలా కార్యాచరణతో సాగాలని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ఎల్‌నినో ప్రభావంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. స్వేచ్ఛగా ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. భవిష్యత్తులో తాగునీటికి సంబంధించి ప్రధాన సమస్య వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే జూన్ వరకు వర్షాలు లేవని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. పశు వులకు పశుగ్రాసం ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించి కరవు పరిస్థితిలో ఆరుతడి పంటలు వేయాలని అన్నదాతలకు సూచిస్తున్నామని అన్నారు. గ్రౌండ్ వాటర్

➤ మిగతా 2వ పేజిలో..

## నేడు విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

**యూనివర్సిటీ పరిధిలో పరీక్షలు వాయిదా**

హైదరాబాద్,జులై23 తెలంగాణ వ్యాప్తంగా ఈ నెల 24న శుక్రవారం విద్యాసంస్థల బంద్‌కు పలు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ), జేఎన్‌టీయూ, తెలంగాణ విశ్వవిద్యాలయం (టీయూ) పరిధిలో నిర్వహించే పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ మేరకు ఆయా వర్సిటీలు ప్రకటించాయి. అనుబంధ కళాశాలల్లో జరగాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేస్తున్నామని.. త్వరలో కొత్త

➤ మిగతా 2వ పేజిలో..



## నేడు దేశవ్యాప్త ఆందోళనలు

- కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు
- శాంతియుతంగా నిరసనలు తెలపాలని సూచన

న్యూఢిల్లీ,జూలై23 నీట్ పేపర్ లీక్‌కు కేంద్రం బాధ్యత వహించాలంటూ ఉద్యమిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) 24న శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చింది. ఇటీవలి

➤ మిగతా 2వ పేజిలో..

## విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

➤ 2వ పేజిలో..

- నాణ్యతలో రాజీపడకుండా సరఫరా
- క్యూర్ పరిధిలో మంచినీటి ప్రణాళికలు
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

## మహానగరం నడిబొడ్డున పేదోడికి ఇల్లు ఉండొద్దా

- పేదలకు ఇళ్లు కడితే... ఎందుకంత కడుపుమంట?
- పదేళ్లు చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే... విష ప్రచారమా?
- కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల్లో పేదలకు వాటా ఇస్తే తప్పా?
- రూ. 60 లక్షల విలువైన ఇంటిని ఆరు లక్షలకే ఇస్తుంటే బీఆర్ఎస్ కు కడుపుమంట



- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను దగా చేసింది బిఆర్ఎస్
- ఇండ్ల కేటాయింపులో బడుగు బలహీన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు
- బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

➤ మిగతా 2వ పేజిలో..

# పార్లమెంటులో ప్రతిష్టంభన

- నీట్ లీకేజీపై చర్చపై కుదరని ఏకాభిప్రాయం
- ధర్మేంద్ర రాజీనామా చేయాల్సిందేనని పట్టు
- విపక్షాల పట్టుతో పార్లమెంట్ నేటికి వాయిదా
- పార్లమెంట్ వెలుపల పరస్పర నినాదాలు

న్యూఢిల్లీ,జూలై23 పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. గురువారం ప్రారంభమైన రెండు నిముషాలకే ఉభయసభలు తొలుత 12గంటలకు వాయిదా పడ్డాయి. అనంతరం సమావేశమైనా సభలు సాగలేదు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేస్తేనే చర్చకు అంగీకరిస్తామని రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే తెగేసి చెప్పారు. నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేటికి వాయిదా పడింది. రాజ్యసభను కూడా మధ్యాహ్నం మూడు గంటల వరకూ వాయిదా పడింది. నీట్ పేపర్ లీక్ ఉదంతానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం



ప్రారంభించాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టాయి. ఈ క్రమంలో సభ పలుమార్లు వాయిదా పడింది. పేపర్ లీక్ జరిగినట్టు ప్రభుత్వం అంగీకరిస్తే వెంటనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్

➤ మిగతా 2వ పేజిలో..

## కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు

- కేంద్రమంత్రి మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు

న్యూఢిల్లీ,జూలై23 జంతర్ మంతర్‌లో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలు పట్టుకుని కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల నేతలు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలను కూల్చాలని చూస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పేపర్లు లీక్ అయినప్పుడు

➤ మిగతా 2వ పేజిలో..

## విద్యార్థులతో చర్చలకు మేం సిద్ధం

- ఎప్పుడైనా..ఎక్కడైనా చర్చిద్దాం రండి
- సందేశం పంపిన కేంద్రమంత్రి జితేంద్రసింగ్

న్యూఢిల్లీ,జూలై23 నీట్ పేపర్ లీకేజీపై ఆందోళనలు ఉధృతమైన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు ముమ్మరం చేసింది. చర్చలకు రావాలని విద్యార్థులు, కాక్రోచ్

➤ మిగతా 2వ పేజిలో..

## గ్లోబరినాతో మీరెందుకు ఒప్పందం చేసుకున్నారు

- పగలు కాంగ్రెస్, రాత్రి బిజెపితో రేవంత్ సావాసం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

➤ 2వ పేజిలో..

# ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం

రోజురోజుకూ పడిపోతోందని.. దీనిని పెంచేందుకు ప్రత్యేక యాక్షన్ ఎ÷-లాన్ ద్వారా ముందుకెళ్లాలని దిశానిర్దేశర చేశారు. వీబీజీ రాంజీ ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంతలు తవ్వే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రతి వర్షం చుక్కను కాపాడుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఈ సమావేశంలో సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తాగునీటి సరఫరా, సాగునీటి నిర్వహణ, పశుగ్రాసం, చెరువుల్లో నీటి నిల్వలు, ఇతర అత్యవసర చర్యలపై సమీక్ష నిర్వహించారు. తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రౌండ్ వాటర్ పెంపునకు ఇంకుడు గుంతల తవ్వకం, రైతులు ఆరుతడి పంటలు, ఆయిల్ ఫామ్ సాగు చేపట్లేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, అవసరమైన వనరులను సిద్ధంగా ఉంచాలని సమావేశంలో నిర్ణయించారు.

# నేడు విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

తేదీని ప్రకటిస్తామని ఓయూ, జేఎన్‌టీయూ, టీయూ తెలిపాయి. ఈ మేరకు అనుబంధ కళాశాలలకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించాయి. నీట్ పేపర్ లీకేజీ దోషులను శిక్షించడంతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పలు విద్యార్థి సంఘాలు 24న బంద్‌కు పిలుపునిచ్చాయి.

# నేడు దేశవ్యాప్త ఆందోళనలు

జంతర్‌మంతర్-పార్లమెంటు ర్యాలీ సందర్భంగా యువతపై పోలీసుల కర్కశత్వాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిరసనకు పిలుపునిచ్చినట్టు తెలిపింది. ఈ కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు, ఇతర ఏర్పాట్లకు సిద్ధం కావాలని యువతను కోరింది. శాంతియుతంగానే నిరసనలు ఉండాలని కూడా సూచించింది. పేపర్ లీక్ అంశంపై చర్చకు తాము సిద్ధమని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ మరో నిరసన కార్యక్రమానికి సిద్ధం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నిరసన కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు పొందేందుకు, ఏర్పాట్లు చేసేందుకు విద్యార్థి సంఘాలు, యూత్ ఆర్గనైజేషన్లు కలిసి పనిచేయాలని సీజేపీ పిలుపునిచ్చింది. నీట్ పేపర్ లీక్ అంశంలో సీజేపీ డిమాండ్స్ గురించి ఈ నిరసనల్లో బహిరంగంగా చదవాలని పేర్కొంది. బాధితులకు సంఘీభావంగా ఇంక్విలాబ్ జిందాబాద్, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేయాలని కూడా సూచించింది. నిరసనల్లో కేవలం సానుకూల నినాదాలను మాత్రమే చేయాలని చెప్పింది. ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొంది. నిరసనకు అనుమతి ఉన్న ప్రాంతాలకే పరిమితం కావాలని, ట్రాఫిక్‌కు ఆటంకాలు లేకుండా చూసుకోవాలని సూచించింది. రెచ్చగొట్టే చర్యలకు స్పందించవద్దని కూడా పేర్కొంది. ఇక నీట్ ఉదంతంపై విచారణ కోసం కేంద్రం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. ఇదిలావుంటే సీజేపీ ఆందోళనల నేపథ్యంలో న్యూఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్ (ఎన్‌డీటీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆందోళనల తీవ్రత అధికంగా ఉన్న కన్నాట్ ప్లేస్ ప్రాంతంలో గురువారం సాయంత్రం 6:30కే దుకాణాలు, కార్యాలయాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. అందుకు యజమానులు సహకరించాలని కోరింది. ఎన్‌డీటీఏ ఆదేశాలను ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఎక్స్‌లో పోస్టు చేశారు. సాయంత్రం 6:30 గంటలకే దుకాణాలు మూసేయమనడం, జంతర్‌మంతర్ వద్ద పోలీసులను మోహరించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై కేంద్రం మరోసారి బలప్రయోగం చేయాలని చూస్తోందని ఆరోపించారు.

## పార్లమెంటులో ప్రతిష్టంభన

డిమాండ్ చేశారు.రూల్ 267 కింద చర్చ చేపట్టాలని కోరుతుంటే ప్రభుత్వం అంగీకరించట్లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కేంద్రం అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాతే తాము ఏ చర్చకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ వెలుపల విపక్షాలు, బిజెపిలు పరస్పర ఆందోళనలకు దిగారు. నిరసలనతో హోరెత్తించారు. కాంగ్రెస్ ఇండియా కూటమి ఒకవైపు, ఎన్‌డిఎ నేతలు మరో వైపు నిలబడి నినాదాలు చేశారు.

# విద్యార్థులతో చర్చలకు మేం సిద్ధం

జనతాపార్టీ (సీజేపీ) నేతలను మరోసారి ఆహ్వానించారు. 'మీకు అనుకూలంగా ఉండే సమయంలో ఎప్పుడైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ పిలుపునిచ్చారు. ఆందోళనకారులకు కేంద్రం నాలుగు ప్రతిపాదనలు చేసింది. వాటిపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆందోళనకారుల తరఫున కొందరు వచ్చి ప్రభుత్వంతో చర్చించవచ్చు. మీరు ఎప్పుడైనా రావొచ్చు. ప్రభుత్వం తరఫున నేను, జేపీ నడ్డా చర్చలో పాల్గొంటాం అని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. జేపీ నడ్డా కార్యాలయంలోగానీ, ఆయన నివాసంలో గానీ చర్చిద్దామన్నారు. తొలుత చర్చ ప్రారంభిస్తే.. క్రమంగా సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

# గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ

విరుచుకుపడ్డారు.కేటీఆర్ బర్త్ డే పై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కేటీఆర్ పుట్టిన రోజు దావత్ ఇస్తాడో అడగాలి. కేటీఆర్ ఇచ్చే దావత్ నేను తీసుకోలేనేమో. ఆయనవి అన్నీ వేరే పార్టీలు' అంటూ సెటైర్ విసిరారు. హరీశ్ గొప్పవాడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. అతి తెలివి తేటలతో ఏదిపడితే అది మాట్లాడతానంటే నడవదని హరీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు కన్నెపెల్లి పంపు హౌజ్ గురించి మాట్లాడుతున్నారని... మేడిగడ్డ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ గురించి మాట్లాడితే ప్రజలు చెప్పుతో కొడతారని మండిపడ్డారు. మేడిగడ్డ కట్టింది, కూల్చింది బీఆర్ఎస్ వాళ్లే అని వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అయిపోయే వరకూ ఎమ్మెల్యేలను గ్రామాల్లోనే ఉండమని చెప్పానని ముఖ్యమంత్రి అన్నారు. సర్ నాయకులకు సంబంధించింది కాదని, ప్రజలకు సంబంధించిందని ఖస్పష్టం చేశారు. 'తెలిసీ తెలియక నాకు రెండు ఓట్లు ఉన్నాయని అంటున్నారు. కలెక్టర్ అనుమతి తీసుకొని నా గ్రామంలో ఉన్న ఓటును కొడంగల్‌కు మార్చుకున్నాను. గతంలో కొడంగల్ ప్రాంతం కర్ణాటకలోని జిల్లాలో ఉండేది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు చేసినప్పుడు కొడంగల్ పాలమూరులోకి వచ్చిందని చెప్పారు. బీజేపీ కుట్రపూరితంగా ఓట్లను తొలగించే అవకాశముందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతంలో అమాయకుల ఓట్లు పోయే అవకాశముందన్నారు. సర్ ఉద్దేశం ప్రక్షాళన అని.. కుట్ర పూరితంగా సర్‌ను వాడుతున్నారని ఆరోపించారు. సర్ పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే అని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు పోతే.. కాంగ్రెస్ ఓట్లు పోయినట్టే అని అన్నారు. అవగాహన లేకపోవడం, సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల ఓట్లు పోయే అవకాశముందన్నారు. 'ఓటుహక్కు లేకపోతే పథకాలు పోతాయి.. ఓటుహక్కు లేకపోతే ఆధార్ పోతుంది. ఓటుహక్కు లేకపోతే గుర్తింపే ఉండదు... ఓటుహక్కు లేకపోతే సంక్షేమం రాదు' అని అన్నారు.

బీజేపీలో అంతర్గత కలహాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నాయకులకు ఒకరంటే ఒకరికి పడదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు ఎక్కడుంటాయో బీజేపీకి తెలుసని వెల్లడించారు. చిన్నచిన్న కారణాలతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు ఇవ్వాలని డిసైడ్ అయిందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు.. బ్రోకర్లకు అమ్ముకొని దళారీ వ్యవస్థ తెచ్చారని మండిపడ్డారు. 'మేం ఏం చేస్తున్నామో అదే చెప్తున్నాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్ఐఆర్ పూర్తయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందని.. అలా జరగకుండా ఉండేందుకు బీఎల్‌వోలను పెట్టామన్నారు. ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయని సీఎం ప్రశ్నించారు. గతంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ఆంధ్ర ఓట్లన్నీ తొలగించారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళితే.. జీహెచ్ఎంసీ కమిషనర్‌పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా బాగా పనిచేస్తోంది.. చాలా ఆస్తులు స్వాధీనం చేసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి పాల్పడినందుకే హరీశ్‌రావుకు కొన్నాళ్లు మంత్రి పదవి ఇవ్వకుండా కేసీఆర్ పక్కన పెట్టారు. గత ప్రభుత్వంలో ఇంటర్ పేపర్ల మూల్యాంకనంలో జరిగిన తప్పిదాలతో 27 మంది విద్యార్థులు బలయ్యారు. గ్లోబరీనా సంస్థ విషయంలో కేటీఆర్ నిజాయతీ నిరూపించుకోవాలన్నారు. విద్యార్థుల మృతికి కారణమైన ఆయన క్షమాపణ చెప్పాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బీఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయలేదని అన్నారు. పేదలకు ఇచ్చే ఇళ్లను బీఆర్ఎస్ నేతలు దళారులకు అమ్ముకున్నారు. జన్వాడ ఫాంహౌస్ భూములపై కేటీఆర్ విచారణ కోరాలి. మేం అధికారంలోకి వచ్చాకే ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌక్‌ను తిరిగి ఓపెన్ చేశాం. నాడు వాళ్లు మూసిన ధర్నా చౌక్‌లోనే కేటీఆర్ ధర్నా చేస్తామంటున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు.

## సాధ్యమైనంత త్వరగా ఉద్యమకారుల గుర్తింపు

వివరించారు. ఉద్యమకారులను ఎలా ఎంపిక చేయాలి? ఎలా గౌరవించాలి అనే దానిపై అన్ని పార్టీల నుంచి అభిప్రాయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని అన్ని పార్టీలు స్వాగతించాయని తెలిపారు. సంఘాల నుంచి వచ్చిన సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తామని స్పష్టం చేశారు. ఈ చర్చలకు 13 వేల మంది హాజరయ్యారని వివరించారు. దాదాపు వెయ్యి మంది సూచనలు చేశారని చెప్పారు. అయితే ఈ సమావేశాలు ముగియలేదని అన్నారు. వీటిపై ఆన్‌లైన్‌లో అభిప్రాయాలు కూడా తీసుకుంటామని తెలిపారు. అందుకు సంబంధించిన తేదీలు ప్రకటించి.. ఉద్యమకారులు, సంఘాల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని స్పష్టం చేశారు. ఉద్యమకారులకు తగిన గౌరవం దక్కేలా ఈ కమిటీ పని చేస్తుందని చైర్మన్ కేశవరావు వివరించారు. త్వరలో వివిధ జిల్లాల్లో పర్యటించి.. ఉద్యమకారులు, సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తామని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను గౌరవిస్తామని తెలిపారు. ఆయనను కూడా ఈ చర్చలకు ఆహ్వానిస్తామని చెప్పారు. అప్పటి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కూడా సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. డిసెంబర్‌లోపే ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్సీ దయాకర్ వివరించారు.

# కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు

కాంగ్రెస్‌లోని నేతలు ఏ రోజైన రాజీనామా చేశారా? అని ఆ పార్టీ నేతలను నిలదీశారు. యూపీఏ హయాంలో ప్రశ్న పత్రాలు లీక్ అయ్యాయనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని ఆ పార్టీ నేతలకు కేంద్ర మంత్రి ఈ సందర్భంగా సూచించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌తోపాటు రాష్ట్రాల్లో జరుగుతున్న సంఘటనలు దురదృష్టకరమని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సంఘటనలు రాజకీయ ప్రేరేపితమైనవని అభివర్ణించారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. గతంలో షాహిన్‌బాగ్‌లో ఆందోళనలు చేసిన నిరసనకారులు దీని వెనుక ఉన్నట్లు అనిపిస్తుందని అన్నారు. నీట్ పేపర్ లీక్ చేసిన వారిని అరెస్ట్ చేసి కేంద్ర ప్రభుత్వం జైలులో పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు నష్టం జరగ వద్దని మరోసారి నీట్ పరీక్షను నిర్వహించామని వివరించారు. పేపర్ లీక్‌పై 2024 చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్రాన్ని ప్రశ్నించే హక్కు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఉందా? అని బల్లగుద్దీ ప్రశ్నించారు. ఏ ముఖం పెట్టుకొని ప్రధాని ఇంటి ముందు ధర్నా చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఫాస్ట్ ట్రాక్ ద్వారా చట్టాన్ని మరింత కఠినం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పదో తరగతి పేపర్ లీక్ అయిందని అన్నారు. మరి ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా ఎందుకు చేయలేదని ఆ పార్టీ నేతలను ఆయన నిలదీశారు. చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించే సత్తా మీకు ఎక్కడిదంటూ తెలంగాణలోని అధికార పార్టీ నేతల తీరును ఆయన ఎండగట్టారు. విద్యార్థులపై ప్రేమ లేదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు.

# విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

హైదరాబాద్,జులై23 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే యూనిఫామ్‌ల నాణ్యతలో రాజీపడబోమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పంపిణీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల యూనిఫామ్‌లపై అధికారులతో సీఎం సమీక్షించారు. విద్యార్థుల యూనిఫామ్‌లు త్వరగా సరఫరా చేసేలా సంస్థలపై ఒత్తిడి తేవాలి. ఆగస్ట్ 15 నాటికి విద్యార్థులకు వాటిని అందించాలన్నారు. ఆ తర్వాత ప్రతి విద్యార్థి నుంచి అభిప్రాయాన్ని సేకరించాలి. ఆ అభిప్రాయాల ఆధారంగా వచ్చే ఏడాది యూనిఫామ్‌లు పంపిణీ చేయాలి. గత ప్రభుత్వ హయాంలో ఈ విషయంలో అడ్డగోలుగా వ్యవహరించారు. పేద పిల్లల కోసం పనిచేస్తున్నామన్న దృష్టితో అధికారులు పనిచేయాలి. వచ్చే ఏడాది జూన్ 2 నాటికే విద్యార్థులకు యూనిఫామ్‌లు అందేలా కార్యాచరణ రూపొందించాలని రేవంత్ ఆదేశించారు. ఇదిలావుంటే క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమి) పరిధిలో తాగునీటి సరఫరాకు సంబంధించి సమగ్ర తాగు నీటి సరఫరా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లతో పాటు విలీన మున్సిపాలిటీల్లోనూ తాగు నీటి సరఫరాలో ఏకరూపత ఉండాలని చెప్పారు. రానున్న 50 ఏళ్ల అవసరాలకు తగినట్లు మాస్టర్ ప్లాన్ ఉండాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. హైదరాబాద్ మహానగర తాగునీటి సరఫరా, సీవరేజీ బోర్డు పరిధిలోని పనులపై ముఖ్యమంత్రి ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం నెలకొనడంతో తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న తాగునీటి వనరులను అనుసంధానించా లని చెప్పారు. ఏదైనా కారణాలతో ఒక సోర్స్ నుంచి నీరు సరఫరా కాకపోయినా మరో సోర్స్ నుంచి వచ్చే నీటిని ఆయా ప్రాంతాలకు సరఫరా చేసేందుకు అనుసంధానత ఉపయోగపడుతుందని అన్నారు.

జీహెచ్ఎంసీ పరిధిలో అనేక సంవత్సరాలుగా పలు ప్రాంతాల్లో మూడు నాలుగు రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా చేస్తున్నారని, ఇక ముందు ఆ పరిస్థితి ఉండకూడదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆయా ప్రాంతాలకు రోజు విడిచి రోజు నీరు సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న తాగునీటి సరఫరా పనులను ఏడాదిన్నరలోపు కచ్చితంగా పూర్తి చేయాలని అధికారులకు తేల్చిచెప్పారు. ఎస్టీపీల నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి గారు ఆరా తీశారు. ఎస్టీపీల నిర్మాణాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే వాటిని వేగంగా పరిష్కరించుకునేందుకు ప్రయత్నించాలని చెప్పారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన పనులు, ఎస్టీపీల నిర్మాణ పనుల ప్రగతిపై ప్రతి నెల తనకు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతి తెలుసుకునేందుకు వీలుగా డ్యాష్‌బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో పరిశ్రమలు, వివిధ నిర్మాణ పనుల్లో గ్రే వాటర్ వాడేలా నిబంధనలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. సమీక్షలో మున్సిపల్ వ్యవహారాల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయష్ రంజన్ గారు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ , జల మండలి ఎండీ కె అశోక్ రెడ్డి , జేఎండీ మయాంక్ మిట్టల్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్లోబరినా తో మీరెందుకు ఒప్పందం చేసుకున్నారు

వరంగల్,జూలై 23 గ్లోబరీనా తన బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఇప్పటికే పరువు నష్టం నోటీసులు పంపానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ముఖ్యమంత్రి.. ఒక్కసారి కూడా ప్రధాని నరేంద్ర మోదీ పేరును ప్రస్తావించలేదని విమర్శించారు. లోక్‌భవన్ ముందు ధర్నా చేయాల్సింది పోయి కొడంగల్‌లో ధర్నా చేయడం రాజకీయ నాటకం మాత్రమే అని విమర్శించారు. 'గ్లోబరీనా నిజంగానే నా బినామీ సంస్థ అయితే, అదే సంస్థతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఒప్పందాలు చేసుకుంది? మీ ప్రభుత్వమే ఆ సంస్థతో ఒప్పందాలు చేసుకుని, ఇప్పుడు అది నా బినామీ సంస్థ అని చెప్పడం ఎంతవరకు సమంజసం?' అని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పగలు కాంగ్రెస్‌తో.. రాత్రి బీజేపీతో ఉంటారంటూ దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కు ఒక మూట ఇస్తే, బీజేపీకి రెండు మూటలు పంపుతున్నారని ఆరోపించారు. నేను సీఐడీ విచారణకు సిద్ధం.. రేవంత్ రెడ్డి కుటుంబ అవినీతి అంశంలో సిట్, సీఐడీ విచారణకు సిద్ధమా' అంటే మాజీ మంత్రి సవాల్ విసిరారు. మోదీ పేరును ప్రస్తావించడానికి కూడా సీఎం భయపడుతున్నారన్నారు. ఓ వైపు పాత కేసుల భయం, మరోవైపు అమృత్ పథకం, ఇతర కాంట్రాక్టుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వంతో రాజీ రాజకీయాలు చేస్తున్నా రన్నారు. గ్లోబరీనా సంస్థపై రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్నారు. రుజువు చేయాలని.. లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు

## మహానగరం నడిబొడ్డున పేదోడికి ఇల్లు ఉండొద్దా

హైదరాబాద్,జూలై 23 హైదరాబాద్ మహానగరం నడిబొడ్డులో పేదలకు గౌరవ ప్రదమైన సొంతింటిని అందించాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూసి బీఆర్ఎస్ నాయకత్వం తీవ్ర అసహనానికి గురవుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార,పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతంలోనే వారి సొంతింటి కలను నెరవేర్చడానికి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని వారు నివసిస్తున్న ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ ఇళ్ల కోసం స్థానికంగా అందుబాటులో ఉన్న మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా మీసేవ వాట్సాప్ నెంబర్ (8096958096), వెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, దరఖాస్తులు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో వారు చేయలేని పనిని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విష ప్రచారాలతో రాజకీయ లబ్ధిపొందాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో పేదల సొంతింటి కలను నెరవేర్చలేక పోయింది. నగరంలోనే పుట్టి పెరిగి అక్కడే జీవిస్తున్న నిరుపేద కుటుంబాలకు నగర నడిబొడ్డులో సొంతింటిని సమకూర్చవలసిన బాధ్యతను విస్మరించి, వారిని నగరానికి దూరంగా నెట్టివేసింది. ఉద్యోగాలు, ఉపాధి, పిల్లల చదువులు, వైద్య సౌకర్యాలకు దూరంగా 30?40 కిలోమీటర్ల దూరంలో కనీస వసతులు కల్పించకుండా అరకొరగా ఇళ్లను నిర్మించి అదే పేదల సంక్షేమమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రజా ప్రభుత్వం పేదోడు కూడా హైదరాబాద్ నడిబొడ్డులోనే గౌరవంగా జీవించాలనే భావనతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ భూములను ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తూ పేదలకు శాశ్వత భరోసా కల్పించే చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే దానిపైనా బీఆర్ఎస్ విషప్రచారం చేస్తోంది.పేదోడు హైదరాబాద్‌లో ఉండకూడదా? నగరంలో అత్యంత విలువైన ప్రభుత్వ భూములలో పేదలకు ఇళ్లు నిర్మించకూడదా? ప్రభుత్వ భూములు కొద్దిమంది కోసం మాత్రమేనా? పేదల కోసం వినియోగిస్తే ఎందుకింత కడుపుమంటని అన్నారు. పేదోడిపై తుపాకి పెట్టి రాజకీయాలు చేయాలనుకోవడం అత్యంత దుర్మార్గం.

## ఎన్‌హెచ్-65 విస్తరణ, ఫ్లైఓవర్ పనుల పరిశీలన.. వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం



అక్షరం న్యూస్ । సూర్యాపేట, జూలై 23:

సూర్యాపేట జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి-65 (ఎన్‌హెచ్-65)పై జరుగుతున్న రహదారి విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ గురువారం సంయుక్తంగా పరిశీలించారు. జాతీయ రహదారుల అథారిటీ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులతో కలిసి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారి విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ, నిర్మాణ పనుల సమయంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని రకాల ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాల నివారణ కోసం అవసరమైన ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, రక్షణ కంచెలు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమర్థంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జాతీయ రహదారుల అథారిటీ అధికారులు, జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## గిన్నిస్ ప్రపంచ రికార్డులో స్థానం సంపాదించిన ఎన్టిపిసి సెయింట్ క్లేర్ విద్యార్థులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ ఏడాది ఏప్రిల్ 26న నిర్వహించిన అతిపెద్ద కరాటే ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని ఎన్‌టీపీసీ సెయింట్ క్లేర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గిన్నిస్ ప్రపంచ రికార్డులో చోటు సంపాదించారు. ఈ విశిష్ట విజయంతో పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. అంతర్జాతీయ తైక్వాండో సంస్థ, విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం వెయ్యి రెండు వందల పన్నెండు మంది కరాటే క్రీడాకారులు ఒకేసారి కరాటే ప్రదర్శన నిర్వహించి గిన్నిస్ ప్రపంచ రికార్డు నెలకొల్పారు. ఈ చారిత్రాత్మక ఘట్టంలో సెయింట్ క్లేర్ ఉన్నత పాఠశాలకు చెందిన సునేహ, సంయుక్త, అక్షయ్, అభిషేక్, కీర్తి, హేమలత, సుహాన్ పాల్గొని గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ ఎ. డొమినిక్ విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషి, క్రమశిక్షణ, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ ప్రతిష్ఠాత్మక విజయానికి కృషి చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు, శిక్షకులు, నిర్వాహకులను పాఠశాల యాజమాన్యం హృదయపూర్వకంగా అభినందించింది.

## పాలకుర్తిలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పాలకుర్తి మండలంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 25 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి మండల సర్పంచ్‌లు, సంబంధిత శాఖల అధికారులు, ముఖ్య నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.. గురుకులంలో విద్యార్థులతో కలిసి భోజనం





అక్షరం న్యూస్ । సూర్యాపేట టౌన్, జూలై 23:

సూర్యాపేట పరిధిలోని ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెరుగైన వసతి, నాణ్యమైన ఆహారం, ఉత్తమ విద్య అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ కిచెన్, డైనింగ్ హాల్, కూరగాయల నిల్వ గది, బియ్యం, నిత్యావసర సరుకుల గదులను పరిశీలించారు. సరుకులను పరిశుభ్రంగా, నాణ్యత దెబ్బతినకుండా ఎత్తైన ప్రదేశంలో నిల్వ చేయాలని, గుడ్లను అవసరానికి అనుగుణంగా మాత్రమే నిల్వ ఉంచాలని సూచించారు. వంటశాల, భోజనశాల పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం పదో తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు కొద్దిసేపు హిందీ పాఠాన్ని బోధించారు. విద్యార్థులతో మమేకమై చదువుపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. కంప్యూటర్ ల్యాబ్, క్రీడా మైదానాన్ని పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యతో పాటు క్రీడలు, కంప్యూటర్ పరిజ్ఞానంలోనూ రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్లేగ్రౌండ్ విస్తరణపై విద్యార్థుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్న కలెక్టర్ వారితో కలిసి భోజనం చేశారు. భోజనం నాణ్యత సంతృప్తికరంగా ఉందని పేర్కొన్నారు. మెస్ కమిటీ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహిస్తూ ప్రతిరోజూ స్టాక్ వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మెటిక్ చార్జీలకు అనుగుణంగా నిర్దేశిత మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పించాలని, టాయిలెట్లు, ఫ్యాన్లు, లైట్లు, డోర్లకు సంబంధించిన చిన్నపాటి మరమ్మతులను 15 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాలు భవాని, సిబ్బంది పాల్గొన్నారు.

# 70 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

- **ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సవాల్**
- **గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటన**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం 10 వేల ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదని, అలాంటప్పుడు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో 70 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసి నియామకాలు పూర్తి చేసినట్లు నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధమని ఆయన ప్రకటించారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉద్యోగాల అంశంపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు చెబుతున్న లెక్కలకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వ్యాఖ్యలకు ఎలాంటి పొంతన లేదన్నారు. రాష్ట్ర పరిస్థితులపై అవగాహన లేకుండానే ఎమ్మెల్యే మాట్లాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే దాదాపు 60 వేల ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు విడుదల చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు వచ్చినా వాటిని కాంగ్రెస్ సాధనగా చెప్పుకోవడం సరైంది కాదన్నారు. ఉద్యోగాల నియామకాలపై ఎప్పుడైనా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బహిరంగ చర్చకు తాము సిద్ధమని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కూడా సిద్ధంగా రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనలో లక్షా 60 వేల ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్న చందర్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలు చేసే నైతిక హక్కు రాజ్ ఠాకూర్‌కు లేదన్నారు. కేటీఆర్‌ను రాజీనామా చేయాలని వ్యాఖ్యానించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సాగునీటి పరిస్థితిపై కూడా చందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. రెండున్నరేళ్ల క్రితం గోదావరి నది సముద్రాన్ని తలపించేలా ఉండేదని, ప్రస్తుతం ఎండిపోయిన పరిస్థితి నెలకొందని ఆరోపించారు. కన్నేపల్లి పంప్ హౌస్ ద్వారా నీటి సరఫరా ప్రారంభించేలా ముఖ్యమంత్రితో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు సూచిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని, రాజకీయ ప్రచారాల కోసం అనవసర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

# రాహుల్ గాంధీ తీరుపై రామగుండం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన...!






- **సీఐపై ఆగ్రహం వ్యక్తంచేసిన లికందుల సంధ్యారాణి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నీట్ పరీక్ష అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకుంటూ కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ చేస్తున్న రాజకీయాలను నిరసిస్తూ గురువారం గోదావరిఖని చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ రామగుండం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, నీట్ అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించిందని, దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల ఆందోళనలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. విద్యార్థులకు న్యాయం జరగాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా గోదావరిఖని సీఐ ఇంద్రసేనారెడ్డి వ్యవహరించిన తీరు పట్ల బీజేపీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఐ కాంగ్రెస్ కార్యకర్తలా వ్యవహరించారని, ప్రజాస్వామ్యబద్ధమైన నిరసనకు ఆటంకం కలిగించారని ఆరోపించారు. పోలీసులు దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్నప్పటికీ, అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేసినట్లు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరికీ శాంతియుత నిరసన తెలిపే హక్కు ఉందని, పోలీసులు రాజకీయ పక్షపాతం లేకుండా విధులు నిర్వహించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును రాజకీయాల కోసం ఉపయోగించకుండా కాంగ్రెస్ పార్టీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సులువ లక్ష్మీనారాయణ, చిలుక భారతి మరియు మండల అధ్యక్షులు గుండ బోయిన భూమయ్య, ఊరగొండ అపర్ణ,జక్కన బాలు, ఎల్తూరి సరిత,బండారి శ్యాం పటేల్,అంకరి భరత్,మాదరపోయిన రాకేష్, రాజ్ కుమార్ చారి, బియ్యాల మహేందర్, వకుళాభరణం వేణు ,కొట్టే ప్రవీణ్,సిలారపు కళ్యాణ్, బుంగ మహేష్, పాకాల నరసింహారెడ్డి, జక్కుల పద్మ - ప్రవీణ్, గంగరాజు,పాల్గొన్నారు.



## సినీ నేపథ్య గాయని జానకి కి ఘన నివాళు లు గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సంతాప సభ



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

గోదావరిఖని సింగరేణి ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం స్ఫూర్తి భవన్లో సినీ నేపథ్య గాయని ఎస్ జానకి సంతాప సభను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జానకి చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనము పాటించి పుష్పాంజలి ఘటిస్తూ కళాకారులందరూ ఘనంగా నివాళులు అర్పించారు.భారతీయ సినీ సంగీతానికి ఆమె చేసిన సేవలు మరువలేవని కళాకారులు అభిప్రాయపడినారు ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న గొప్ప గాయని జానకి గారని వారు మనదేశంలో పుట్టడం భారతదేశానికే గర్వకారణమని కళాకారులు అభిప్రాయపడ్డారు.ఆమె పాడిన కొన్ని మధుర గీతాలను కరాకారులు స్మరించుకున్నారు.పిల్లలకు పెద్దలకు వృద్ధులకు అనుకూలంగా పాటలు పాడిన గొప్ప గాయని జానకి అలాంటి గాయని మళ్లీ సంగీత ప్రపంచంలో పుట్టడం మనం చూడలేమని వారిని గుర్తు చేసుకుంటూ ఘనంగా నివాళులు అంజలి ఘటించారు.ఈ యొక్క సంతాప సభలో కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీనివాస్ సహాయ కార్యదర్శి పానుగంటి అంజలి కారుపాకల మాధవి బాలాజీ సంస్థ కళాకారులు లెల్లెల వెంకటేశ్వరరావు శిల్పి కళా సంస్థ వ్యవస్థాపకులు మేకప్ అంజిబాబు కృషి కళా సంస్థ డాన్స్ మాస్టర్ బీరుక లక్ష్మణ్ నటరాజ నృత్య నికేతన్ దుర్గం రాజేశ్వరరావు శ్రీరామ భక్త హనుమాన్ భజన మండలి అధ్యక్షులు పానుగంటి మధునయ్య శ్రీ లక్ష్మీనరసింహ కళామండలి సభ్యులు జుంజుపల్లి లక్ష్మీనారాయణ మొదలగువారు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జూలై. 25.న అరుణోదయ నాగన్న సంతాప సభ ను విజయవంతం చెయ్యండి

- ఎన్ టి పి సి లో నాగన్న సంతాప సభ పోస్టర్ ఆవిష్కరణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జూలై 3వ తేదిన అనారోగ్యం తో మరణించిన అరుణోదయ సాంస్కృతిక సమాక్య వ్యవస్థాపక సభ్యులు, తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ఈనెల 25 న అరుణోదయ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగేఈ సంతాప సభలో కవులు, కళాకారులు కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఎన్ టి పి సిలో నాగన్న సంతాప సభ వాల్ పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్.లి మాట్లాడుతూ... దేశంలో విప్లవం రావాలని కలలు కనడమే కాకుండా విప్లవం కోసమే జీవితాంతం జీవించిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ నాగన్న అని ఆయన ఆశయాలు భావితరాలకు ప్రజా పోరాటాలకు పూర్తిగా నిలుస్తాయని అన్నారు.కామ్రేడ్ నాగన్న మరణం విప్లవ సాంస్కృతిక రంగానికి తీరనీ లోటని నాగన్న దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజా ఉద్యమాలలో ఉంటూ ప్రజల కోసం జీవించాడని అన్నారు. కామ్రేడ్ నాగన్న ఆశయాలను కొనసాగించాలని కవులు,కళాకారులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి , ఐఎఫ్టియు జిల్లా నాయకులు పి స్వామి,ఓ సుధాకర్, మండన్న , లచ్చన్న, మహేందర్ ,అనిల్ చిరంజీవి,స్వామి, మహిళా నాయకురాలు సంధ్య , పి లక్ష్మి,రజిత,రాధ,లక్ష్మి, శోభ,మొండక,మంగక్క, పద్మ,రాజేశ్వరి. తదితరులు పాల్గొన్నారు.

## 27న పోలీస్ కమిషనరేట్ లో వాహనాల పాత సామగ్రికి బహిరంగ వేలం




జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ వాహనాలకు సంబంధించిన పాత స్పేర్ పార్ట్స్,టైర్లు, బ్యాటరీలు, ఉపయోగించిన ఇంజిన్ ఆయిల్ను ఈ నెల 27వ తేదీన కమిషనరేట్ హెడ్క్వార్టర్స్లో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాలకు చెందిన ఆసక్తి గల వ్యక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మరిన్ని వివరాల కోసం ఎంటీవో మల్లేశంను 8712656616 నంబర్లో సంప్రదించాలని సూచించారు.

# ఘనంగా బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






ములుగు/నూగూరు వెంకటాపురం/జూలై 23/ అక్షరం న్యూస్:–

మండల కేంద్రంలో బిఎంఎస్(భారతీయ మజ్దూర్ సంగ్)ఆటో యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం అంబేద్కర్ సెంటర్లో ఆటో యూనియన్ నాయకులు,కార్మి కులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు మద్దుకూరి అనిల్ కుమార్ జెండాను ఎగురవేసి మాట్లాడారు... కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా బిఎంఎస్ స్థాపన జరిగిందన్నారు.ఆటో కార్మికుల సంక్షేమం,సామాజిక భద్రత కోసం బిఎంఎస్ నిరంతరం పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ములుగు జిల్లా మాజీ బిఎంఎస్ అధ్యక్షులు మరియు సీని యర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాసరావులు మాట్లాడుతూ..నాయకులు,కార్మికులు అనే భేదం లేకుండా అందరూ సంఘటితంగా కలిసి కట్టుగా ఉండి పార్టీలకతీతంగా కార్మికుల సంక్షేమం కోసం పనిచేయాలని యూనియన్ నాయకులకు,కార్మికులకు సూచించారు.కార్య క్రమంలో మండల ఉపాధ్యక్షులు దుర్గం కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి జల్లి గంపల లక్ష్మీపతి సభ్యులు గగ్గూరి సత్యనారాయణ వెంకటేష్ రాజు శ్రీను దేవేందర్ బిజెపి నాయకులు బొల్లె సునీల్,మహిళా నాయకురాలు దుర్గ తదిత రులు పాల్గొన్నారు.

# రామగుండం చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం





- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రామగుండం పట్టణాన్ని సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. గురువారం నగర మేయర్ మహంకాళి స్వామి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), మున్సిపల్ కమిషనర్ జె. అరుణశ్రీ, నీటి పారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి రామగుండం చెరువును పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రామగుండం చెరువు ఏడాది పొడవునా నీటితో కళకళలాడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువు చుట్టూ మట్టి కట్ట నిర్మించడం ద్వారా ఆక్రమణలను అరికట్టడంతో పాటు సుందరీకరణ పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. చెరువులో పూడిక తొలగింపు పనులను కూడా త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు.రామగుండం చెరువు పరిసరాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించి అంచనాలు సిద్ధం చేయాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు.అనంతరం హౌజింగ్ బోర్డు కాలనీని పరిశీలించిన ఎమ్మెల్యే, శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించి ఆ స్థలాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అలాగే ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణానికి అనువైన స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగుండం మండల తహసీల్దార్ రవీందర్, బొంతల రాజేష్ మారెల్లి రాజిరెడ్డి కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి లేబర్ గేటు వద్ద బీఎంఎస్ వ్యవస్థాపక దినోత్సవం



కార్మికుల హక్కుల పరిరక్షణలో బీఎంఎస్ ముందంజ: కంది శ్రీనివాస్ గౌడ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) 72వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఎన్టీపీసీ గేట్ నంబర్--2 కాకతీయ కమాన్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఎంఎస్ రాష్ట్ర నాయకుడు కంది శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద కార్మిక సంఘంగా బీఎంఎస్ కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సామాజిక భద్రత కోసం నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. కార్మికుల అభ్యున్నతే దేశాభివృద్ధికి పునాదని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా కార్మిక సంక్షేమమే లక్ష్యంగా బీఎంఎస్ పనిచేస్తూ పరిశ్రమల అభివృద్ధి, కార్మికుల సంక్షేమం రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సంఘటిత శక్తితోనే కార్మిక సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని, ప్రతి కార్మికుడు బీఎంఎస్ సిద్ధాంతాలను ఆచరిస్తూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో జిల్లా నాయకులు సత్యం, సతీష్ యాదవ్, శ్యామ్ పటేల్, బండారి, బీఎంఎస్ రామగుండం ఎన్టీపీసీ యూనిట్ ప్రధాన కార్యదర్శి గోల్లూరి పురుషోత్తం, నాయకులు తిరుపతి రెడ్డి, కంద లోకానధన్, లెక్కల పవన్, మంద శ్రీనివాస్ గౌడ్, హరి రాజిరెడ్డి, దాసరి రాజ్కుమార్, అగ్గు అజయ్, కార్మికులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన



జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సింగరేణి రామగుండం ఏరియా–1 సివిల్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వారి హక్కులు, బాధ్యతలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు సింగరేణి సామాజిక భవనంలో గురువారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, కార్మిక చట్టాల ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు లభించే హక్కులు, విధి నిర్వహణలో పాటించాల్సిన బాధ్యతలు, సంస్థ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కార్మికులు తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి, విధులను నిబద్ధతతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.ఉద్యోగుల రాష్ట్ర బీమా పథకం ద్వారా కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు అందుతున్న వైద్య సేవలు, ఉచిత చికిత్స, మందులు, ఆసుపత్రి సౌకర్యాలు, ప్రసూతి సేవలు, ప్రమాదాల సమయంలో లభించే ప్రయోజనాలపై సమగ్రంగా వివరించారు. అలాగే గృహాభివృద్ధి ఆర్థిక సంస్థ బ్యాంకు అందిస్తున్న రుణ చెల్లింపు కార్డుకు అనుబంధంగా కల్పిస్తున్న బీమా రక్షణ, ప్రమాద బీమా, అత్యవసర పరిస్థితుల్లో లభించే ఆర్థిక సహాయం, బీమా ప్రయోజనాలను వినియోగించుకునే విధానాన్ని కూడా వివరించారు.అనంతరం కార్మికులు అడిగిన పలు సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ప్రభుత్వం, సంస్థ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్మికుల సంక్షేమం, భద్రత, ఆరోగ్య పరిరక్షణ, సామాజిక భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిల్ డిపార్ట్మెంట్ డీజీఎం కె.డి.వి. వరప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రతాప్ గిరి రాజు, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, ప్రణీత్, అజయ్, పౌర నిర్మాణ విభాగం పర్యవేక్షకులు, సిబ్బంది, వివిధ కాంట్రాక్టర్లు, కాంట్రాక్టు కార్మికులు, తోటమాలీలు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దేశంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా సూర్యాపేటను తీర్చిదిద్దడమే లక్ష్యం





- చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది

సూర్యాపేట, టౌన్ /జూలై 23:అక్షరం న్యూస్ ।
సూర్యాపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే ఆదర్శవంతమైన నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని 24వ వార్డు సీతారాంపురంలో మున్సిపల్ సాధారణ నిధులతో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న మురికి కాలువ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా 24వ వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ, మల్లేష్ చైర్‌పర్సన్‌ను శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సూర్యాపేట నిర్మాణానికి మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు.వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా దోసపాడు ప్రాజెక్టును త్వరలో పునఃప్రారంభించి, సూర్యాపేట ప్రజలకు శాశ్వత తాగునీటి పరిష్కారం అందించే చర్యలు చేపడతామని తెలిపారు. పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యేక చర్యలు..

- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ.



సూర్యాపేట టౌన్ జులై 23 అక్షరం న్యూస్
జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వాహనాల రద్దీని నియంత్రిస్తూ, ట్రాఫిక్ సమస్యలను పూర్తిగా తొలగించడం ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా పోలీస్ ఎస్పీ నరసింహ తెలిపారు. గురువారం సూర్యాపేట కొత్త బస్టాండ్, పరిసర రోడ్లను స్థానిక పోలీస్ అధికారులు, ఆర్టీసీ అధికారులతో కలిసి ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రయాణికుల భద్రతపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సాధారణ ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బస్టాండ్‌లోకి ఆర్టీసీ బస్సులు సజావుగా వచ్చి వెళ్లేలా ప్రత్యేక మార్గాలను (రూట్లను) ఏర్పాటు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. బస్టాండ్ చుట్టుపక్కల రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు రోడ్లపైకి రాకుండా, తమ పరిధిలోనే వ్యాపారాలు చేసుకోవాలని, లేనిపక్షంలో చర్యలు ఉంటాయని తెలిపారు. బస్టాండ్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా స్థానిక పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పర్యవేక్షించాలని ఆదేశించారు. పొరుగు ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు సూర్యాపేట పట్టణంలో ప్రయాణం సురక్షితంగా, సులభంగా ఉండేలా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్,ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## మేడారం గ్రామానికి మరో అభివృద్ధి కానుక.. ఫుడ్ స్టోరేజ్ భవనానికి శంకుస్థాపన...



సూర్యాపేట /అక్షరం న్యూస్ । నేరేడుచర్ల, జూలై 23:
నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో గురువారం ఫుడ్ స్టోరేజ్ భవనం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ భవనం నిర్మాణంతో గ్రామంలో ఆహార ధాన్యాల నిల్వకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పారేపల్లి సత్యనారాయణ, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, ఎంపీఓ నాగరాజు, ఏఈ కళ్యాణ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి, ఏపీఎం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్టా కృష్ణారావు, ఉప సర్పంచ్ పెద్ది సైదులు, వీఓ అధ్యక్షురాలు కవిత, వీఓఏ ఝాన్సీ పాల్గొన్నారు.అలాగే గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, రాములు, ముక్కంటి, రాజీవ్, రాకేష్, సురేష్, మల్లయ్య, నర్సయ్యతో పాటు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పనులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## శ్రీ విజయదుర్గ అమ్మవారి సన్నిధిలో వైభవంగా నవచండీ హోమం...



సూర్యాపేట /నేరేడుచర్ల, జూలై23/అక్షరం న్యూస్
నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ విజయదుర్గ దేవాలయంలో భక్తుల కమిటీ ఆధ్వర్యంలో గురువారం నవచండీ హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మోలుగు శ్రీనివాసాచార్యులు బృందం వేద మంత్రోచ్చారణల మధ్య హోమ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.అయ్యగార్లు రవి శర్మ, శరత్ శర్మ, ఆంజనేయ శర్మ, ఫణి శర్మ, దిలీప్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో హోమం ఘనంగా సాగింది. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా మాలో మోతీలాల్ బుజ్జి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా, అమ్మవారి పుష్పాలంకరణను రాచకొండ విజయ్ సమర్పించారు. పూజా సామగ్రిని పోరెడ్డి రవీందర్ రెడ్డి, శైలజ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొనతం ఆదిరెడ్డి, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకట్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్, కొనతం కృష్ణారెడ్డి, కొణతం లచ్చిరెడ్డి, మొక్కపాటి శ్రీనివాసరావు, రాచకొండ శ్రీను, సురసాని వెంకట్‌రెడ్డి, శంకర్ రెడ్డి, మచ్చ శీను, రాకేష్, శ్రీను, యారవ సురేష్, ప్రసాద్, మా శెట్టి సైదయ్యతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.





## సోల్తి.కిరణ్ కుమార్ గౌడ్ గారికి ఫిసికల్ ఎడ్యుకేషన్ లో డాక్టరేట్ ప్రధానం





కాకతీయ యూనివర్సిటీలోని ఫిసికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో పార్ట్ టైం అధ్యాపకుడిగా పనిచేస్తున్న సోల్తి.కిరణ్ కుమార్ గౌడ్ గారికి ఏ కంపారటివ్ అనలేసిస్ ఆఫ్ సైకో ఫిజికల్ ఫిట్నెస్ కపోనెంట్స్ అమాంగ్ యూనివర్సిటీ మెన్ అండ్ ఉమెన్ కబడ్డీ అండ్ ఖొఖో ప్లేయర్స్ అనే పరిశోధన గ్రంథం అన్నామలై యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పి.సెంథిల్ గారి పర్యవేక్షణలో సమర్పించగా అన్నామలై యూనివర్సిటీ వారు డా.సోల్తి.కిరణ్ కుమార్ గౌడ్ గారికి ఫిసికల్ ఎడ్యుకేషన్లో డాక్టరేట్ ప్రకటించడం జరిగింది ఆయన స్వగ్రామం బొల్లికుంట ఖిలావరంగల్ మండలం వరంగల్ జిల్లా ఈ సందర్భంగా బొల్లికుంట గ్రామస్థులు మరియు యూనివర్సిటీ లోని అధ్యాపకులు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థిని విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భీమదేవరపల్లి కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్..

- విద్యార్థినుల సంక్షేమమే ప్రథమం
- కేజీబీవీలో భోజనం పరిశుభ్రత వసతి సౌకర్యాలపై కలెక్టర్ ఆరా..
- ఆహార నాణ్యత పరిశుభ్రతలో రాజీ వద్దు
- అధికారులకు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశాలు..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 23/అక్షరం న్యూస్:-
కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను ఆదర్శ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు.



హనుమకొండ జిల్లాభీమదేవరపల్లి మండలంలోని వంగర రోడ్డులో ఉన్న కేజీబీవీ పాఠశాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని వంటశాల, తాగునీటి సౌకర్యాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, హాస్టల్, పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి ఆహార నాణ్యత పరిశుభ్రత ప్రమాణాలపై అధికారులను ప్రశ్నించారు.అనంతరం విద్యార్థినులతో మాట్లాడి విద్య, వసతి, ఆహారం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలలో పరిశుభ్రత ఆహార నాణ్యత, విద్యార్థినుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.తనిఖీలో తహసీల్దార్ రాజేష్, ఎంఈవో సునీతారాణి, ఎంపీడీవో వీరేశం, కేజీబీవీ ప్రత్యేకాధికారి జ్యోతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కేటీఆర్ జన్మదినం సందర్భంగా 42 మంది ఆటో డ్రైవర్లకు రూ.4.20 లక్షల ఆర్థిక సాయం




జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చనిపోయిన, అనారోగ్యంతో బాధపడుతున్న 42 మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలకు మొత్తం రూ.4.20 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. గోదావరిఖనిలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జావీద్ పాషా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, ఫౌండేషన్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాళ్ల హరీష్ రెడ్డి, రాష్ట్ర నేత కౌశికహరి టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, , నడిపెల్లి మురళీధర్ రావు పాల్గొని లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా మంద రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటో కార్మికులు ప్రజలకు నిరంతరం సేవలందిస్తూనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల రూపంలో వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరుస్తున్నారని అన్నారు. అలాంటి ఆటో కార్మికులు నేడు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి నెలకొనడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం కేటీఆర్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో సేవా సంఘం అధ్యక్షుడు శ్రీధర్, ఆటో జేఏసీ జిల్లా కన్వీనర్ ఎనగందుల నాంపల్లి, సహ కన్వీనర్ ఎస్.కే. జబ్బర్, కార్పొరేషన్ అధ్యక్షుడు బురహన్, కాసిపేట రాజయ్య, మడిపెద్ది రమేష్, కార్పొరేటర్లు, ఆటో కార్మిక సంఘాల నాయకులు, వందలాది మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## పీవీ విజ్ఞాన కేంద్రం పనులపై కలెక్టర్ సమీక్ష

- తుది దశ అభివృద్ధి వేగవంతం చేయాలని
- కలెక్టర్ చాహత్ బాజ్ పాయిఅధికారులకు ఆదేశం..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 23/అక్షరం న్యూస్:–

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో నిర్మాణంలో ఉన్న పీవీ విజ్ఞాన కేంద్రం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ గురువారం పరిశీలించారు. మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు స్వగ్రామంలో నిర్మిస్తున్న ఈ కేంద్రం పనులు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించారు. విజ్ఞాన కేంద్రంలోని ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియం, ప్రాంగణంలో నాటిన మొక్కలు, నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు, తాగునీటి సౌకర్యాలు, నిర్వహణ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. వివిధ పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీవీ విజ్ఞాన కేంద్రం అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా



నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం నిర్వహణ కూడా ఆదర్శవంతంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశీలనలో గ్రామ సర్పంచ్ సృజన, కుడా సీపీవో అజిత్‌రెడ్డి, డీఈ రఘు, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లపై సీపీ ప్రత్యేక నజర్





- ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) జులై 23:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా గురువారం సంబంధిత పోలీసు అధికారులు, నేషనల్ హైవే అథారిటీ, రోడ్డు రవాణా శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి జాతీయ రహదారి--163పై హనుమకొండ--హైదరాబాద్ ప్రధాన రహదారి మార్గంలోని కరుణాపురం నుండి పెంబర్తి మార్గంలో అధికంగా ప్రమాదాలు జరుగుతున్న 10కి పైగా బ్లాక్ స్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద రోడ్డు ప్రమాదాలు సంభవించడానికి గల కారణాలను పోలీస్ కమిషనర్ అధికారులతో కలిసి సమగ్రంగా పరిశీలించారు. ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో విస్తృతంగా చర్చించి, సంబంధిత శాఖలకు పలు కీలక సూచనలు చేశారు. ప్రధానంగా జాతీయ రహదారి నుంచి గ్రామాలకు వెళ్లే అనుసంధాన రహదారులు, డివైడర్ ఓపెనింగ్‌లు ఉన్న ప్రాంతాల్లో రాత్రి వేళల్లో వాహనదారులకు స్పష్టంగా కనిపించే విధంగా తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్ల వద్ద వాహనదారులను అప్రమత్తం చేసే హెచ్చరిక బోర్డులు, దిశా నిర్దేశక సూచికలు, రిఫ్లెక్టివ్ సైన్ బోర్డులను అధిక సంఖ్యలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారి వెంట ఉన్న మద్యం దుకాణాల వద్ద వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా పార్కింగ్‌ను క్రమబద్ధీకరించేలా సంబంధిత వ్యాపారులు చర్యలు తీసుకునే విధంగా ఎక్సైజ్ శాఖ అధికారులు చొరవ చూపాలని సూచించారు.

పరిశీలన సందర్భంగా పోలీస్ కమిషనర్ స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కరుణాపురం వద్ద పాదచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జ్) నిర్మించాలని స్థానికులు కోరగా, అవసరమైన ప్రదేశాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారి అధికారులకు సూచించారు. అనంతరం జాతీయ రహదారి--163పై ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన బాధితులను అత్యవసరంగా ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను పరిశీలించి, అందులో అందుబాటులో ఉన్న అత్యవసర వైద్య సౌకర్యాలపై ఆరా తీశారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సిబ్బంది స్పందన, సేవల నిర్వహణ తీరును అడిగి తెలుసుకుని, మరింత సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ట్రాఫిక్ అదనపు డీసీపీ రాయల ప్రభాకర్ రావు, ఘనపూర్ ఏసీపీ భీంశర్మ, ఎన్. హెచ్.ఏ.ఐ పీడీ భరద్వాజ్ ,మేనేజర్ లింగయ్య, ఇన్‌స్పెక్టర్లు వేణు, చేరాలు, ఎస్‌ఐలు నవీన్ కుమార్, శ్రవణ్ కుమార్, ఆర్ఎస్ఐ నవీన్ తో పాటు రోడ్డు రవాణా శాఖ, ఎక్సైజ్ శాఖ, జాతీయ రహదారి అథారిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# పీవీ ఆశయాలకు ప్రతీకగా వంగరలో విజ్ఞాన కేంద్రం





- మంత్రి పొన్నం ప్రభాకర్..
- త్వరలో ప్రారంభానికి సిద్ధం చేయండి అధికారులకు మంత్రి పొన్నం ఆదేశం..

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 23/అక్షరం న్యూస్:–

మాజీ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు ఆశయాలు సేవలను భావితరాలకు చేరవేసేలా ఆయన స్వగ్రామమైన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిర్మాణంలో ఉన్న విజ్ఞాన కేంద్రాన్ని గురువారం పరిశీలించిన మంత్రి తుది దశ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేసి త్వరలోనే ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. విజ్ఞాన కేంద్రంలోని ఫోటో గ్యాలరీ, సైన్స్ మ్యూజియం, అంపీథియేటర్, ఆడిటోరియం, ధ్యాన మందిరం తదితర విభాగాలను మంత్రి సందర్శించారు. ఫోటో గ్యాలరీలో పీవీ నరసింహారావు జీవిత విశేషాలు, రాజకీయ ప్రస్థానం, దేశానికి చేసిన సేవలు ప్రతిబింబించే చిత్రాలు, అరుదైన జ్ఞాపకాలు, చారిత్రక అంశాల ప్రదర్శనపై పీవీ కుటుంబ సభ్యులతో చర్చించి పలు సూచనలు చేశారు. దేశ రాజకీయ, ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శకుడైన పీవీ నరసింహారావు గొప్ప వారసత్వాన్ని ప్రజలకు ముఖ్యంగా యువతకు చేరవేసే విధంగా విజ్ఞాన కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని మంత్రి పేర్కొన్నారు. కేంద్రం పరిసరాల్లో గార్డెన్ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని విస్తృతంగా మొక్కలు నాటడంతో ఆహ్లాద కరమైన వాతా వరణం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ నరసింహా రావు కుమారులు ప్రభాకర్ రావు, రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు జక్కుల అనిల్, ముల్కనూర్ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, బోజ్జపురి అశోక్ ముఖర్జీ, ఊస కోయిల ప్రకాష్, పోగుల శ్రీకాంత్, చిట్కూరి అనిల్, గజ్జల రమేష్, నరేందర్, గజ్జల సురేష్, గుడికందుల రాజు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువతను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీ పాత్ర కీలకం : జిల్లా కలెక్టర్ అంకిత్

**జిల్లాలోని 25 ఎన్‌సీసీ యూనిట్లకు రూ.9 లక్షల విలువైన శిక్షణ సామగ్రి పంపిణీ.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూలై 23 / అక్షరం న్యూస్ –:

యువతలో క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సేవాభావం పెంపొందించి వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా జుంంఎఖవత్ఖు ాంజుఖఅఎవస ాఎఖవఅఎవం ాతీఅజఖ్వ ాఅఎత్వస సంస్థ జిల్లాలోని 25 ఎన్‌సీసీ యూనిట్లకు రూ.9 లక్షల విలువైన శిక్షణ సామగ్రిని అందజేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ ఎన్‌సీసీ యూనిట్లకు శిక్షణ సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్‌సీసీ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సమయపాలన, నాయకత్వ నైపుణ్యాలు, జాతీయ సమైక్యత భావన, సేవా దృక్పథం వంటి విలువలను పెంపొందిస్తుందని అన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, శారీరక దృఢత్వం, సామాజిక బాధ్యత, దేశసేవ పట్ల అంకితభావాన్ని పెంపొందించడంలో ఎన్‌సీసీ శిక్షణ విశేషంగా దోహదపడుతుందని తెలిపారు. ఎన్‌సీసీ ద్వారా తీర్చిదిద్దబడిన యువత భవిష్యత్తులో వివిధ రంగాల్లో రాణించడంతో పాటు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితులు, రక్తదాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎన్‌సీసీ క్యాడెట్లు ఎల్లప్పుడూ ముందుండి సేవలందించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు . జట్టు భావన, క్రమశిక్షణ, సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడానికి ఎన్‌సీసీ అత్యుత్తమ వేదికగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు కార్పొరేట్ సంస్థలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా సహకరించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. ఈ శిక్షణ సామగ్రి ఎన్‌సీసీ క్యాడెట్ల శిక్షణా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయి శిక్షణా శిబిరాలు, రిపబ్లిక్ డే క్యాంపులు, ఇతర పోటీల్లో వారు మరింత ప్రతిభ కనబర్చేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లాలోని 25 ఎన్‌సీసీ యూనిట్లకు 190 డమ్మీ గన్స్, 130 కంపాస్‌లు, 130 సర్వీస్ ప్రొట్రాక్టర్లు, 190 ఎన్‌సీసీ హ్యాండ్‌బుక్స్, 100 పోటీ పరీక్షల పుస్తకాలను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల శాఖ అధికారి పరంధామరెడ్డి, 11 తెలంగాణ బెటాలియన్‌కు చెందిన ఎన్‌సీసీ అధికారులు, జిల్లాలోని 25 ఎన్‌సీసీ యూనిట్ల అసోసియేట్ ఎన్‌సీసీ అధికారులు (ఏఎన్‌ఓలు), 120 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు, 7 డిగ్రీ కళాశాలలు, 18 పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

# యువత మీద కేసులు పెట్టొద్దు





- కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి.
- జిల్లా న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి మహేష్ గడిపెల్లి.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూలై 23 / అక్షరం న్యూస్ –:: నీట్ పరీక్ష పత్రం లీకేజీ ఘటనకు పూర్తి బాధ్యత వహించి కేంద్ర విద్య శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని, విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలనికొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడిపెల్లి మహేశ్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో నీట్ విద్యార్థుల పై పోలీస్ చర్యను ఖండిస్తూ న్యాయవాదులు గురువారం సంఘ కార్యాలయంలో సంఘం అద్యక్షుడు కిరణ్ కుమార్ అద్యక్షతన సర్వసభ్యసమావేశం నిర్వహించారు... ఈసమవేశంలో సభ్యులు ముక్తకంఠంతో ఢిల్లీ పోలిసుల చర్యను ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో పోస్టాఫీసు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలపాలని సమావేశంలో తీర్మానించారు. అనంతరం ర్యాలీగా పోస్టాఫీసు అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి మహేష్ గడి పెల్లి... మాట్లాడుతు ఢిల్లీలో నీట్ విద్యార్థుల పై పోలీస్ చర్యను ఖండిచారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీ చార్జ్ దారుణమన్నారు. నిరసన తెలియజేయడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని, ఈ దేశ యువతకు విద్య, ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ప్రభుత్వం బాధ్యతను విస్మరించినప్పుడు ఇలాంటి ఉద్యమాలే జరుగుతాయని, నిరసన తెలుపుతున్న విద్యార్థులకు దేశ నలుమూలల నుంచి ఆహార పదార్థాలను పంపి దేశ ప్రజలు వారి నిరసనకు మద్దతు తెలియజేశారని ప్రభుత్వం గమనించి వారి డిమాండ్లను నెరవేర్చాలని, కేంద్రం ఒకవైపు సమస్యలు పరిష్కరిస్తామని ప్రకటిస్తూనే మరోవైపు పోలీసులను ఉసిగొల్పడం సరైన విధానం కాదన్నారు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయదాదులు శివరామ్ ప్రసాద్, రమేష్ కుమార్ మక్కడ్, కె.పుల్లయ్య,కోటం రాజు,ఉపేందర్, జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ తదితరులు పాల్గొన్నారు, డిమాండ్ చేసారు.



# రామవరం మాతా-శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూలై 23 /అక్షరం న్యూస్ –:

మాతా–శిశు ఆరోగ్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ వైద్య అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ రామవరం మాతా–శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణ, ఓపీ విభాగం, ప్రసూతి వార్డులు, లేబర్ రూమ్, శిశు వార్డు, ఔషధ నిల్వ గది, ఇతర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, రోగులకు అందిస్తున్న చికిత్సపై వైద్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిస్థితి, వారికి నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, పోషకాహార సదుపాయాలు, ప్రసవాల సంఖ్య తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లు, రోగుల నమోదు వివరాలు, ప్రసవాల రికార్డులు, మందుల నిల్వలు, విధి నిర్వహణ రికార్డులను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది హాజరు నమోదును క్షుణ్ణంగా తనిఖీ చేసి, విధుల్లో ఉన్న ప్రతి ఉద్యోగి పేరు, బాధ్యతల గురించి తెలుసుకున్నారు. ప్రతి ఉద్యోగి సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగిని ఆప్యాయంగా పలకరించి, అవసరమైన వైద్య సేవలను ఎలాంటి ఆలస్యం లేకుండా అందించాలని వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి సూచించారు. గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా వైద్య సేవలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రాంగణం, వార్డులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణం రోగుల ఆరోగ్యానికి ఎంతో అవసరమని, ఆసుపత్రి పరిశుభ్రతపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచేలా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, నర్సులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఈ పరిశీలనలో మాత శిశు ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కార్పొరేషన్ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి

- అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులుకు నిధులు కేటాయించండి.
- రోడ్ల విస్తరణ, మౌలిక వసతుల కల్పనలు నిధులు విడుదల చేయండి.
- ఉప ముఖ్యమంత్రి భట్టికి వినతిపత్రం అందించిన కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూలై 23 / అక్షరం న్యూస్ –: : కార్పొరేషన్ అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకు గురువారం కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొత్తగూడెం పర్యటనకు వచ్చిన సందర్భంగా మేయర్ ఆయనను కలిశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటైన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నగరవ్యాప్తంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యుజిడి) వ్యవస్థ నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరారు. పట్టణంలో పెరిగిన రవాణా అవసరాలకు అనుగుణంగా రోడ్ల విస్తరణతో పాటు రోడ్డు మౌలిక వసతుల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి పనుల ద్వారానే నగర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని తెలిపారు. కార్పొరేషన్ ఆరంభ దశలో ఉన్నందున ప్రత్యేక దృష్టి సారించి నిధుల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మేయర్ అందించిన వినతిపత్రంపై ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, పనుల నిర్వహణకు తగిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. మేయర్ వెంట సిపిఐ నాయకులు కార్పొరేటర్లు ఎండియూసు బోయిన విజయకుమార్, గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



# బిర్లా అనిత సహకారంతో మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 23 / : గురువారం రోజు గోపాలపూర్ గ్రామంలో గౌడెల్లీ గణేష్ అనారోగ్య కారణంగా చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్నీ తెలుసుకున్న బిర్లా ఫాండెషన్ చెర్మన్ బిర్లా అనిత అక్క 50 కే జి బియ్యం అందచేయడం జరిగింది . వారు మా గ్రామం తరుపున మన ఎమ్మెల్యే బిర్లా అయిలన్న కు మరియు బిర్లా ఫాండెషన్ చేర్మెన్ అనితక్క కు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ గ్రామ శాఖ ంని జంగిర్, దాసరి మహేందర్ , పూజారి నరేందర్ , పూజారి వెంకటేష్ , గౌడెల్లి నారాయనా, గౌడెల్లీ స్వామి , చిక్కుడు ఆంజనేయులు , పూలపల్లి శ్రవణ్ , కనుకుంటా



వెంకటేష్ , గౌడెల్లీ శ్రీకాంత్ , గౌడెల్లి ఎల్లం తదితరులు పోలొగొన్నారు..

# అశ్వరావుపేటలో పోలీసుల ప్రత్యేక తనిఖీలు





- లైసెన్స్, పత్రాలు లేని వాహనాలపై కఠిన చర్యలు.
- 256 వాహనాల తనిఖీ.. 78 చలాన్లు.

**మూడు బైకులు డిటైన్.**

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / జూలై 23 / అక్షరం న్యూస్ :-జిల్లాలో రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు అశ్వారావుపేటలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు అశ్వారావుపేట ఎస్‌హెచ్‌ఓ టి. యయాతి రాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది స్థానిక రింగ్ సెంటర్ వద్ద నాకాబంది చేపట్టి వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు.

ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు కొనసాగిన ఈ ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 256 వాహనాలను పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ 78 వాహనాలకు చలాన్లు విధించారు.తనిఖీల్లో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 34 మంది, నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు ఉన్న 16 వాహనాలు, సీటు బెల్టు ధరించని ఏడుగురు కారు డ్రైవర్లు, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ ఉపయోగించిన ఒక వ్యక్తిపై కేసులు నమోదు చేశారు. అలాగే సరైన పత్రాలు లేని మూడు మోటార్‌సైకిళ్లను డిటైన్ చేశారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని చెల్లుబాటు అయ్యే పత్రాలు వెంట ఉంచుకోవాలని పోలీసులు వాహనదారులకు సూచించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ఎస్‌హెచ్‌ఓ టి. యయాతి రాజుతో పాటు అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీలంక ప్రతినిధులను ఆకట్టుకున్న ములుకనూర్ సహకార స్ఫూర్తి...





- జిల్లా సహకార అధికారి బి. మోహన్ సందర్శన..
- ఎన్నికైన 32 మంది స్థానిక ప్రజాప్రతినిధుల బృందం సందర్శన..
- సహకార సంఘం పనితీరుపై ఆసక్తిగా అధ్యయనం..

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 23/అక్షరం న్యూస్:-

భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 10 రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా శ్రీలంకకు చెందిన 32 మంది స్థానిక ప్రజాప్రతినిధుల బృందం గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూర్ సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీని సందర్శించింది. జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ సంస్థ (ఎన్ఐఆర్‌డీపీఆర్) హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ అధ్యయన పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఆలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి సహకార సంఘం చరిత్ర కార్యకలాపాలు రైతులకు అందిస్తున్న సేవలు సహకార వ్యవస్థ ద్వారా సభ్య రైతుల జీవితాల్లో వచ్చిన మార్పులను ప్రతినిధులకు వివరించారు. అనంతరం ప్రతినిధులతో పరస్పర చర్చలు నిర్వహించి వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. తమ ప్రాంతాల్లోనూ ములుకనూర్ సహకార మోడల్‌లోని ఉత్తమ విధానాలను అమలు చేసి రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ప్రతినిధులు సంఘం పనితీరును అభినందిస్తూ పలు అంశాలపై ఆసక్తిగా వివరాలు తెలుసుకున్నారు.అదే సందర్భంగా హనుమకొండ జిల్లా సహకార అధికారి బి. మోహన్ ములుకనూర్ సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటీని సందర్శించి సంఘం నిర్వహణ, రైతులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. సంఘం కార్యకలాపాలపై అధ్యక్షుడు ఆలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి ఆయనకు వివరించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సహకార ఆడిట్ అధికారి కె. కోదండరాములు, భీమదేవరపల్లి మండల సహకార నోడల్ అధికారి రవీంద్ర, సంఘ జనరల్ మేనేజర్ ఎం. రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సాధించాలి




- మండల వ్యవసాయ శాఖ అధికారి మయన్ మంజుఖన్
- వైరా మండలంలో
- మండలం, గ్రామస్థాయి అధికారులు ఎల్ నినో ప్రభావంపై అవగాహన విస్తృతంగా కార్యక్రమాలు
ూ

ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 23 (అక్షరం న్యూస్)

వైరా మండలంలోని తాటిపూడి, అష్టమగుర్తి, దాచాపురం, కేజీ. సిరిపురం గ్రామాల్లో రైతులకు ఎల్ నినో ప్రభావంపై అవగాహన కల్పించారు. గురువారం మండలం, గ్రామస్థాయి అధికారులు ఎల్ నినో ప్రభావంపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మయన్ మంజుఖన్ మాట్లాడుతూ రైతులు వానా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అపరాలు, చిరుధాన్యాపు పంటలు సాగు చేయాలని ఎవరు నీటి లభ్యత లేకుండా పంటలు వేయడానికి సిద్ధపడకూడదు అని తెలియజేశారు. అదేవిధంగా నీటి కుంటల నిర్మాణం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్ నినో ప్రభావం వలన భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి అని గ్రామస్తులు రైతులు పంట కుంటలు నిర్మించుకోవాలని రైతులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మయన్ మంజుఖన్, ఎంపీడీవో భూక్యా సక్రియ, ఏపీవో అనురాధ, ఎంపీ ఓ, ఏఈఓ లు వెంపటి కీర్తి, పరిటాల వెంకట నరసయ్య, మేడ రాజేష్, చామకూరి యశ్వంత్, పంచాయతీ కార్యదర్శులు వెటర్నరీ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, సర్పంచులు తాడిపూడి సర్పంచ్ జువాజీ అశ్విని, అష్టగుర్తి సర్పంచ్ కంచర్ల అనిత, దాచపురం సర్పంచ్ గూడూరు వెంకట రావమ్మ, సిరిపురం కేజీ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, నల్లమోతు వెంకటేశ్వరరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## చొప్పదండిలో ఘనంగా 72వ బీఎంఎస్ స్థాపనా దినోత్సవ వేడుకలు

-• చొప్పదండిలో రెపరెపలాడిన బీఎంఎస్ పతాకం



చొప్పదండి /కరీంనగర్,జులై 23 (అక్షరం న్యూస్ )

భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) 72వ స్థాపనా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చొప్పదండిలో బీఎంఎస్ నాయకుడు రేషవేణి వేణు ఆధ్వర్యంలో బీఎంఎస్ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రేషవేణి వేణు మాట్లాడుతూ, 1955 జూలై 23న దత్తోపంత్ ఠేంగడి స్థాపించిన భారతీయ మజ్దూర్ సంఘ్ నేడు దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా ఎదిగి, కోట్లాది మంది కార్మికుల హక్కులు, సంక్షేమం, సామాజిక భద్రత కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. కార్మికుల ప్రయోజనాలతో పాటు దేశ ప్రయోజనాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ, పారిశ్రామిక శాంతి, ఉత్పాదకత, జాతీయ అభివృద్ధి లక్ష్యాలతో బీఎంఎస్ పనిచేస్తోందని పేర్కొన్నారు.అసంఘటిత రంగ కార్మికులు, స్ట్రీట్ వెండర్లు, ఆటో కార్మికులు, చిరు వ్యాపారులు సహా అన్ని వర్గాల శ్రామికుల సమస్యల పరిష్కారానికి బీఎంఎస్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని తెలిపారు. కార్మికులు ఐక్యంగా ఉంటేనే వారి హక్కుల సాధనతో పాటు సమాజాభివృద్ధి, దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్ట్రీట్ వెండర్స్, ఆటో యూనియన్ సభ్యులు, బీఎంఎస్ కార్యకర్తలు

## మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

- రూ.43,540 నగదు, 52 పేకముక్కలు, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం... నలుగురు అరెస్టు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 23 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నేరాల నియంత్రణలో భాగంగా టాస్క్‌ఫోర్స్/నార్కోటిక్ బృందం చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంజపడుగు గ్రామంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు.నమ్మదగిన సమాచారం మేరకు గుంజపడుగు గ్రామంలో కొందరు వ్యక్తులు నగదును పందెంగా పెట్టుకుని మూడు ముక్కల పేకాట ఆడుతున్నట్లు తెలుసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని దాడి నిర్వహించారు. ఈ దాడిలో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని,వారి వద్ద నుంచి 52 పేకముక్కలు, రూ.43,540 నగదు, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.మరో నిందితుడు అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు.అతని కోసం గాలింపు చర్యలు చేపట్టామని, త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని వెల్లడించారు.తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పట్టుబడిన నిందితులను, స్వాధీనం చేసుకున్న నగదు మరియు ఇతర వస్తువులతో కలిసి మంథని పోలీస్ స్టేషన్ అధికారులకు అప్పగించారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందుల లేకుండా చేస్తాం

**ఆర్డిఓ గంగయ్య**

ఓదెల/ పెద్దపల్లి జూలై 23(అక్షరం న్యూస్)

ఓదెల మండలం శానగొండ గ్రామంలో సర్పంచ్ రాజు ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ పరిధిలోని గొల్లపల్లి వద్ద ప్రతిపాదిత రైల్వే (ఫ్లైఓవర్) నిర్మాణంపై ఆర్డీవో గంగయ్య రైతులతో సమావేశమై వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ప్రజా రవాణా ప్రత్యేక సహకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వనజ నాయక్, రైల్వే శాఖ అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శరీరానికి ఐరన్ లభించాలంటే.. ఈ ఆహారాలను తీసుకోవాలి..

ఇనుము మనిషి శరీరానికి అత్యంత అవసరమైన ఖనిజం. ఇది హిమోగ్లోబిన్ తయారీలో కీలక పాత్ర పోషిస్తుంది. హిమోగ్లోబిన్ రక్తం ద్వారా ఆక్సిజన్‌ను శరీరమంతా చేరవేయ డానికి సహాయపడుతుంది. శరీరంలో ఇనుము సరిపడినంత ఉండటం వల్ల శక్తి స్థాయిలు, మెదడు పనితీరు మెరుగ్గా ఉంటాయి.

**దానిమ్మ పండ్లు, బీట్ రూట్..**

వేసవిలో ఐరన్ ను పెంచుకోడానికి దానిమ్మ పండు మంచి ఎంపిక. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, ఇనుము, ఫైబర్, పొటాషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జీర్ణక్రియను సులభతరం చేయడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. పాలకూర కూడా ఇనుముకు మంచి వనరు.

# గాంధీకి మద్దతుగా ముల్కనూరులో కాంగ్రెస్ శాంతియుత నిరసన

- ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం కొనసాగింది.
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 23/అక్షరం న్యూస్:

లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి సంఘీభావం ప్రకటిస్తూ, కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ముల్కనూరులోని అంబేద్కర్ కూడలి వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. టీపీసీసీ పిలుపు మేరకు చేపట్టిన ఈ ఆందోళనకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ, సేవాదళ్‌తో పాటు అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్యలు దేశానికి శ్రేయస్కరం కావని అన్నారు. ప్రతిపక్షాల స్వరాన్ని అణిచివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని రాజ్యాంగ పరిరక్షణతో పాటు ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ నిరసనలో సర్పంచులు జాలి ప్రమోద్‌రెడ్డి, కేతిరి లక్ష్మారెడ్డి, వెంకన్న, గోపగాని తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిదురాల స్వరూప, ఎల్కతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి, సట్ల శ్రీలత, లలిత, మంగ రామచంద్రం, ఉసకోయిల ప్రకాష్, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, చంద్రశేఖర్ గుప్తా, చిట్కూరి అనిల్, పోగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ నిరంకుశ వైఖరిని ఖండిస్తూ సిపిఎం నాయకుల నిరసన



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 23: కలెక్టర్ నిరంకుశ వైఖరిని ఖండిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఎం నాయకులు గురువారం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గంగాపురం మహేందర్ మాట్లాడుతూ విద్య, వైద్య, రైతాంగ సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మం దలాలలో సర్వే నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయంలోని సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేయడానికి సిపిఎం జిల్లా ప్రతినిధి బృందం వెళ్లగా, అధికారులు దానిని స్వీకరించేందుకు నిరాకరించడం అత్యంత బాధాకరం, ప్రజాస్వామ్య విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాగం ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం చేయకుండా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు పొదల నాగరాజు, కడారి ఐలయ్య. మైలారం వెంకటేశ్వర్లు, అంజయ్య. అరూరి లక్ష్మయ్య, జమాల్, పాశబోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఐ ఆర్ మండలంలో 92.38 శాతం పూర్తి తహసిల్దార్ వనజ



ఓదెల /పెద్దపల్లి జూలై 23(అక్షరం న్యూస్ )

ఓదెల మండలంలో ఓటర్ గణన (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోందని తహశీల్దార్ వనజ నాయక్ పేర్కొన్నారు గురువారం మీడియాతో మాట్లాడుతూ మండలంలోని 40 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న 35,226 మంది ఓటర్లలో ఇప్పటివరకు 32,188 ఫారాలను అప్లోడ్ చేసినట్లు వెల్లడించారు. దీంతో ప్రక్రియ 92.38 శాతం పూర్తై జిల్లాలో ఓదెల మండలం తొలి స్థానంలో నిలిచిందన్నారు. మిగిలిన ఫారాల సేకరణ, అప్లోడ్ యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రతి ఓటరు తమతో పాటు కుటుంబ సభ్యుల ఓటర్ గణన ఫారాలను సకాలంలో పూరించి అధికారులకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ధర్నా, రాస్తారోకో





యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 23 / : గురువారం రోజు ఏఐసిసి పిసిసి పిలుపుమేరకు రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుకు నిరసనగా ఆత్మకూరు మండల కేంద్రంలో ధర్నా మరియు రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు (ఎం) మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందడి అనంత రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల నీట్ పరీక్ష పత్రం లీక్ జరిగిందని సుమారు 21 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని , చాలామంది విద్యార్థులు భవిష్యత్తు నాశనం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మద్దతుగా రాహుల్ గాంధీ నిరసన తెలియజేస్తుంటే కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తుందని తెలిపారు. దేశ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న రాహుల్ గాంధీ మరియు ప్రియాంక గాంధీ లను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యం స్ఫూర్తిని దెబ్బతీయడం లాంటిదని పేర్కొన్నారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు , ప్రజాపతినిధులు, సర్పంచులు , అనుబంధ సంఘాల నాయకులు , యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యూ ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.నా

# కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి బైటాయించి నిరసన ధర్నా చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బీర్ల అయిలయ్య.






యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్ / యాదగిరిగుట్ట / జూలై 23 / : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ,బీర్ల అయిలయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వంటి అగ్ర నాయకులను ఈడ్చుకెళ్తూ కూడా రోడ్లపై 'మ్యాన్హాండ్లింగ్' చేశారని, మహిళా కానిస్టేబుళ్లతో ప్రియాంక గాంధీని నెట్టి వేయించడం బీజేపీ అరాచక పాలనకు పరాకాష్ట అని విమర్శించారు. యాదగిరిగుట్ట పట్టణంలో రోడ్డు పై మంత్రి వర్యులు కొండ సురేఖ ,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో కలసి బైటాయించి నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 ఏళ్లలో ఎన్టీఏ ఆధ్వర్యంలో దాదాపు 150కి పైగా ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని మంత్రి ఆరోపించారు. సరైన న్యాయం జరగక ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రధాని నరేంద్ర మోదీకి కనపడకపోవడం శోచనీయమన్నారు. నేడు కోట్లాది మంది విద్యార్థుల జీవితాలు నాశనమవుతున్న మోదీ ప్రభుత్వం స్పందించకపోవడం, బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. ప్రధాని మోదీ వెంటనే స్పందించి రద్దు చేయాలని, పారదర్శకంగా కొత్త సంస్థ ద్వారా పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల డిమాండ్లు నెరవేరే వరకు కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కేంద్రంలోఅధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నీట్ ఎగ్జామ్ పేపర్ లీక్, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టును నిరసిస్తూ గురువారం యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో కలిసి మాట్లాడారు. నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా క్వశ్చన్ పేపర్ల లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రిని వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, నిరుద్యోగులు తమ భవిష్యత్తు కోసం చేపట్టిన ధర్నా పై పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని మంత్రి మండిపడ్డారు. లాఠీఛార్జ్ చేసి తలలు పగిలేలా, కాళ్లు చేతులు విరిగేలా కొట్టడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి భారత్ గౌడ్ , నువ్వుల రమేష్, వాణీ భారత్ గౌడ్, ఎరుకల హేమేందర్ గౌడ్ , రాజీవ్ గాంధీ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాక్రోచ్ జనతా పార్టీ నిరసనపై పోలీసుల ధమన కాండను ఖండించండి

- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.
- కేంద్రీకృత నీట్ ను రద్దు చేయాలి.
- మాస్ లైన్ సంయుక్త మండల కమిటీ డిమాండ్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ జూలై 23/ అక్షరం న్యూస్ –:

జులై 20వ తేదీన కాక్రోచ్ జనతా పార్టీ ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర నిర్వహించిన నిరసన ప్రదర్శన పై కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఢిల్లీ పోలీసుల దమన కాండను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది అని ఈ సందర్భంగా గురువారం జగన్నాధపురం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ.కాక్రోచ్ జనతా పార్టీ ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర నిర్వహించిన నిరసన ప్రదర్శన పై కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఢిల్లీ పోలీసులు విచక్షణ రహితంగా విద్యార్థులపై లాఠీచార్జిని భాష్పవాయు ప్రయోగించడం శాంతియుతంగా తమ డిమాండ్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వ జవాబు దారితనాన్ని కోరిన విద్యార్థి సమోహం పై పోలీసులు గుండాల్లాగా విద్యార్థులపై విరుచుకుపడి దాడి చేశారు. తలలుపగలగొట్టారు శరీరాలను ఉనం చేశారు. విద్యార్థులు విద్యార్థినిలు తేడా లేకుండా దాడి చేయడాన్ని దుర్మార్గంగా భావిస్తున్నాము అని అన్నారు. ఒక విద్యార్థిని ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతూది కొందరు విద్యార్థులు ఇప్పటికీ కనపడకపోవడం ఆందోళన కలిగిస్తుంది కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యా హక్కును కేంద్ర ప్రభుత్వం కనీస అభిప్రాయం లేకుండా తన ఆధిపత్యం లోకి తీసుకొని దేశవ్యాప్తంగా ఎన్టిఏ ఆధ్వర్యంలో నీట్ పరీక్షను 2017 సంవత్సరంలో ప్రారంభించింది బలం బలహీన రాష్ట్రాల మధ్య కార్పొరేట్ ప్రభుత్వ విద్యాసంస్థల మధ్య పోటీని నిర్వహించి సామర్థ్యాన్ని నిరూపించుకో మన్నది 2015 నుండి ఇప్పటివరకు ఏడుసార్లు నీటు పేపర్ కుంభకోణాలకు గురైనది లక్షలాది విద్యార్థులపై తీవ్ర ప్రభావానికి గురి చేసింది వందల మంది ఆత్మహత్యలు పురికొల్పింది కేంద్ర కృత నీటి పరీక్ష అవసరం లేదని రాష్ట్ర మాటల్ని కాదని కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నది అని అన్నారు. ఈ సంవత్సరం 23 లక్షల మంది విద్యార్థులు చదివి రాసి సేద తీరుతున్న వేళ హఠాత్తుగా నీటు పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది విద్యార్థులను దిగ్భ్రాంతికి గురి చేయడమే కాకుండా ఇబ్బందులు పాలు చేసింది దేశవ్యాప్తంగా 20 మంది విద్యార్థులు ఆత్మహత్యలు (ప్రభుత్వ హత్యలు) చేసుకున్నారు. ఈ విషయమై నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కించిత్తు పచ్చుతాపం లేకుండా వ్యవహరిస్తున్నది. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం నుండి కోరుతూ కాక్రోచ్ జత పార్టీ విద్యామంత్రి నరేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ దీక్షకు దిగింది 20 రోజులుగా సామాజిక కార్యకర్త నిరాహారదీక్షకు పూనుకున్నారు. ప్రభుత్వం చర్చల ద్వారా నిరాహార దీక్షను ఉపసంహరించాల్సింది పోయి దుర్మార్గంగా అరెస్ట్ చేసింది 20వ తేదీన నిర్వహించిన నిరసన ర్యాలీపై దుర్మార్గంగా దాడి చేసింది దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాముఇప్పటికైనా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలి కేంద్రీకృత నీటి పరీక్ష విధానాన్ని రద్దు చేయాలి విద్యార్థులపై అక్రమంగా పెట్టిన కేసులని ఎత్తివేయాలని అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం విద్యార్థులకు ఉద్యమిస్తున్న కాక్రో జనతా పార్టీ ఉద్యమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మద్దతుగా ఉంటుందని స్పష్టం చేస్తున్నాం ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ విలేకరుల సమావేశంలో మండల నాయకులు యర్రగొర్ల రామారావు,నకిరకంటి నాగేశ్వరరావు,పద్దం లక్ష్మణ్ రావు, ఓరుగంటి శ్రీనివాస్, బండారు నాగేంద్రబాబు, రాచన్నగూడెం సర్పంచ్ మడకం విజయ మరియు మూకమామిడి సర్పంచ్ కొర్సా ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భూ రీ-సర్వేను వందశాతం పారదర్శకంగా నిర్వహిస్తున్నాం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





- సంబంధిత రైతుల సమక్షంలోనే సరిహద్దుల నిర్ధారణ..
- భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం నమోదు
- సత్తుపల్లి తహసీల్దారు కార్యాలయం లో బేతుపల్లి భూ రీ-సర్వే ప్రక్రియను ఎమ్మెల్యే కు వివరించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం జిల్లా/సత్తుపల్లి జూలై 23 (అక్షరం న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ రీ-సర్వే కార్యక్రమాన్ని ఖచ్చితంగా నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం సత్తుపల్లి తహసీల్దారు కార్యాలయంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి మండల సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా బేతుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీ-సర్వే వివరాలను కంప్యూటర్ లో చేసే డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో భూ సర్వే ప్రక్రియ, సేకరించిన సమాచారాన్ని డిజిటల్ రికార్డుల్లో నమోదు చేస్తున్న తీరును క్షుణ్ణంగా ఎమ్మెల్యే కు కలెక్టర్ వివరించారు. రోజుకు 10 బృందాలతో సూమరు 300 ఎకరాల భూ రీసర్వే చేస్తున్నామని, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి, రీ-సర్వేలో ప్రతి దశను నిబంధనలకు లోబడి, పూర్తి ఆధారాలతో నమోదు చేస్తున్నామని, సర్వే సమయంలో సేకరించిన ప్రతి వివరాన్ని భూ యజమానులు, రైతుల సమక్షంలో ధ్రువీకరించి, పంచనామ చేసిన సమాచారం, భూ హద్దులు, సర్వే నంబర్లు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలు తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వేతో భూముల హద్దులు శాస్త్రీయంగా నిర్ధారించబడి, భూ రికార్డులు నవీకరించబడతాయని అన్నారు. రైతులకు స్పష్టమైన యాజమాన్య హక్కులు, పారదర్శక భూ రికార్డులు అందుబాటులోకి రావడంతో పాటు వంద శాతం భూ వివాదాల పరిష్కారానికి ఇది దోహదపడుతుందని అన్నారు.

ప్రతి భూ రీ-సర్వే సమయంలో సంబంధిత రైతు వద్ద ఉన్న పట్టాదారు పాస్‌బుక్, పాత పహాణీలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, సాగుకు సంబంధించిన ఇతర ఆధారాలు వంటి అన్ని పత్రాలు సర్వే నోటీసు అందించినట్లు రసీదు తీసుకోవడం, ఫోటోలతో కూడిన పంచనామా తయారు చేయడం, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ నమోదు చేయడం వంటి ప్రక్రియలను పూర్తి చేస్తున్నామని తెలిపారు. భూ సర్వే పూర్తయిన వెంటనే రైతు సమక్షంలోనే కొలతల వివరాలను వివరిస్తూ అవసరమైతే రైతు అభ్యర్థన మేరకు మరోసారి కొలతలు తీసి సందేహాలను నివృత్తి చేస్తున్నామని, రైతుకు వచ్చిన విస్తీర్ణాన్ని స్పష్టంగా తెలియజేసి, అతని అంగీకారంతో సంతకం తీసుకుంటు న్నామని అన్నారు. ఇలా పారదర్శకంగా వ్యవహరిస్తూన్నాం కాబట్టి రీ-సర్వేపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సత్తుపల్లి తహసీల్దారు సత్యనారాయణ, సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొండపల్లి-మోటమర్రి రైల్వే సెక్షన్ విభజనకు తీవ్ర వ్యతిరేకత

- ఎస్సీఆర్‌లోనే మధిరను కొనసాగించాలని లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి డిమాండ్.
- దక్షిణ మధ్య రైల్వే నుంచి ఎస్సీఓఆర్‌కు బదలాయించడం వల్ల తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం..
- లోక్‌సభలో 377 నిబంధన కింద ప్రస్తావించిన కాంగ్రెస్ ఎంపీ రామసహాయం ..



ఖమ్మం జిల్లా/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 23 (అక్షరం న్యూస్)

న్యూ ఢిల్లీ: కొండపల్లి-మోటమర్రి రైల్వే సెక్షన్‌తో పాటు మధిర రైల్వే స్టేషన్‌ను దక్షిణ మధ్య రైల్వే (ఎస్ సిఆర్) నుంచి విశాఖపట్నం ప్రధాన కార్యాలయంగా ఉన్న నూతన దక్షిణ కోస్తా రైల్వే (ఎస్ సి.ఓఆర్) జోన్‌కు బదలాయించాలన్న ప్రతిపాదనపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా.. గురువారం 377 నిబంధన కింద ఆయన ఈ కీలక అంశాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. తెలంగాణలోని మధిర రైల్వే స్టేషన్ సికింద్రాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఎస్సీఆర్ పాలనలోనే బాగు..మెరుగైన రవాణా సౌకర్యాలు, మౌలిక వసతులు, సమయపాలన మరియు ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్‌లతో అద్భుతమైన అభివృద్ధిని సాధించిందని ఎంపీ పేర్కొన్నారు. సికింద్రాబాద్ నుంచి ఎస్సీఆర్ అధికార యంత్రాంగం సమర్థవంతమైన సమన్వయం, సకాలంలో నిర్ణయాలు తీసుకోవడం మరియు ప్రయాణికుల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తోందని తెలిపారు. విశాఖపట్నం కేంద్రంగా ఉన్న ఎస్సీఓఆర్ జోన్‌కు ఈ సెక్షన్‌ను మార్చితే పరిపాలనాపరమైన జాప్యం..స్థానిక అవసరాలపై దృష్టి తగ్గడం మరియు తెలంగాణ నుంచి వనరులు పక్కదారి పట్టే ప్రమాదం ఉందని ప్రజలు తీవ్రంగా భయపడుతున్నారన్నారు. ఈ రైల్వే సెక్షన్‌ను బదలాయించడం వల్ల క్రమక్రమంగా ఈ ప్రాంతంలో ఎస్సీఆర్ ఉనికి బలహీనపడుతుందని, హైదరాబాద్, ఖమ్మం, విజయవాడ తదితర కీలక గమ్యస్థానాలకు నిత్యం ప్రయాణించే వేలాది మంది ప్రయాణికులు నష్టపోతారని ఆయన వివరించారు. ఈ తీవ్ర ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని.. రైల్వే మంత్రిత్వ శాఖ తక్షణమే స్పందించి ఈ ప్రతిపాదిత బదలాయింపును ఉపసంహరించుకోవాలని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కోరారు. మధిర, మోటమర్రి, ఎర్రుపాలెం రైల్వే స్టేషన్లతో పాటు ఖమ్మం జిల్లా ప్రాదేశిక పరిధి వరకు ఉన్న రైల్వే లైనును దక్షిణ మధ్య రైల్వే (ఎస్ సిఆర్) జోన్ కిందనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. తద్వారా ప్రాంతీయ ప్రయోజనాలను పరిరక్షించి, ప్రయాణికులకు నిరంతరం మెరుగైన, స్నేహపూర్వక రైలు సేవలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

- నీటి సంరక్షణకు చర్యలు చేపట్టాలి ..
- మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ






ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 23 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిది లోని 6 వార్డు నందు జల్ సంచయ్ జన్ భాగిధారి (జే.ఎస్.జే.బి)3.0కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్

డాక్టర్ కాపా చంద్రకళ కమిషనర్ మేడూరి రామచంద్రరావు మాట్లాడుతూ ప్రజలందరూ భాగస్వాములు కావాలి వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జల్ సంచయ్ జన్ భాగిధారి (జే.ఎస్.జే.బి) 3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతిపౌరుడు తనవంతు బాధ్యతగా పాల్గొనవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, వ్యాపారసంస్థలు, స్వచ్ఛందసంస్థలు మరియు యువత అందరూ ఈకార్యక్రమంలో చురుకుగా పాల్గొని వర్షపు నీటిసంరక్షణ చర్యలను చేపట్టాలని, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, నీటివృథాను నివారించాలని, భూగర్భజలాలను పెంపొందించాలని, చెరువులు పరిరక్షించాలని, ప్రతిఇంటిలో వర్షపు నీటిసంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది.

ప్రతి ఇంటివద్ద వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలమట్టం పెరుగుటకు, భవిష్యత్ తరాలకు తగిన నీటి భద్రత కల్పించుటకు మరియు పర్యావరణ పరిరక్షణకు మనమందరం తోడ్పడవచ్చు. నీటి ప్రతి బొట్టు అమూల్యమైనది. భవిష్యత్తరాలకు నీటిభద్రతను కల్పించాలంటే ప్రతిపౌరుడు బాధ్యతతో వ్యవహరించి నీటిసంరక్షణలో భాగస్వామి కావాలి. ప్రజల సహకారంతోనే ఈూకార్యక్రమం విజయవంతమవుతుందని, అందరూ స్వచ్ఛందంగా పాల్గొని "జల్ సంచయ్ జన్ భాగిధారి" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేయడమైనది. ఈ ప్రజాఉద్యమాన్ని విజయవంతంచేయడానికి వైరామున్సిపాలిటీతో కలిసి ప్రతిపౌరుడు స్వచ్ఛందంగా పాల్గొని నీటిసంరక్షణకు కట్టుబడి ముందుకు రావలసిందిగా మున్సిపల్ కమీషనర్ విజ్ఞప్తిచేస్తున్నారు. నీటిని ఆదా చేద్దాం -- భావితరాలకు భద్రతకల్పిద్దాం. ఈకార్యక్రమంలో "మున్సిపల్ కమీషనర్ మేడూరి రామచంద్రరావు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళికృష్ణ మున్సిపల్ మేనేజర్ సుధీర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వెంకట్రావు మెప్మా ఆర్పి ఫాతిమా తోటకూర శ్రీకాంత్ వార్డు ప్రజలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి వైద్యాధికారి



ఓదెల/ పెద్దపల్లి జూలై 23(అక్షరం న్యూస్)

సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు తగిన జాగ్రత్త తీసుకోవాలని ఓదెల ప్రభుత్వం వైద్యాధికారి డాక్టర్ సాయబేజీ ఖాన్ పేర్కొన్నారుఓదెల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. షాహెబాజ్ ఖాన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, కుండీలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. చిన్నపిల్లలకు పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యంపై అవగాహన కల్పించి తగిన జాగ్రత్తలు తీసుకునేలా తల్లిదండ్రులు చూడాలని సూచించారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతకు జూలై 25న జాబ్ మేళా...

జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

ఖమ్మం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 23 (అక్షరం న్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 25న శనివారం నాడు ఉదయం 10 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ ఎదురుగా ఉన్న టీటీడీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా ఖమ్మం, హైదరాబాద్ ప్రాంతాల్లోని ప్రముఖ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ఆమె తెలిపారు. భారత్ హ్యుందాయ్, వరుణ్ మోటార్స్, అపోలో ఫార్మసీ సంస్థలు జాబ్ మేళాలో పాల్గొని వివిధ విభాగాల్లో అభ్యర్థులను నియమించనున్నట్లు పేర్కొన్నారు. భారత్ హ్యుందాయ్ లో సర్వీస్ అడ్వైజర్లు, ఫైనాన్స్ కోఆర్డినేటర్లు, టెక్నీషియన్లు, టెలీ కాలర్ పోస్టులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే వరుణ్ మోటార్స్ లో ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్, రిలేషన్‌షిప్ మేనేజర్లు, బాడీ అడ్వైజర్లు, డెంటర్లు, టెక్నీషియన్ల పోస్టులకు నియామకాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోస్టులకు డిగ్రీ, డిప్లొమా, ఐ టి ఐ అర్హత గలవారు అరుగ్లులని, ఎంపికైన వారికి 12 వేల నుండి 20 వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. అపోలో ఫార్మసీ, హైదరాబాద్ లో ఫార్మసిస్టులు, ఫార్మసీ అసిస్టెంట్ల కోసం 50 ఖాళీలు ఉన్నాయని, డి.ఫార్మసీ లేదా బి.ఫార్మసీ అర్హత కలిగిన 19 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.20 వేల వరకు వేతనం అందజేయనున్నట్లు వెల్లడించారు. అర్హత, ఆసక్తి గల ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో జూలై 25న నిర్వహించే జాబ్ మేళాకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి కోరారు. జాబ్ మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 7036902902, 8247656356 నంబర్ల నందు సంప్రదించాలని సూచించారు.

# కాజిపల్లి డిపో గీతా కార్మికుల భద్రతకు తెలంగాణ ప్రభుత్వ సేఫ్టీ కిట్లు పంపిణీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : గీతా కార్మికుల ప్రాణ భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కాటమయ్య సేఫ్టీ కిట్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎక్సైజ్ శాఖ, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాజిపల్లి కల్లు డిపో సభ్యులకు సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు. రామగుండం ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్ కిట్లను సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గీతా కార్మికులు తాటి, ఈత చెట్లను ఎక్కే సమయంలో ప్రమాదాలను తగ్గించి వారి ప్రాణాలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ సేఫ్టీ కిట్లను ఉచితంగా అందజేస్తోందన్నారు. సేఫ్టీ కిట్‌లో భద్రతా బెల్ట్, హెల్మెట్, తాడు, చేతి తొడుగులు, రక్షణ పరికరాలు తదితర సామగ్రి ఉంటుందని, వీటిని తప్పనిసరిగా వినియోగించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. కార్యక్రమంలో కాజిపల్లి కల్లు డిపో సభ్యులు బోడిగే భరత్ గౌడ్, బుర్ర సతీష్ గౌడ్, బుర్ర శంకర్ గౌడ్, ముషణం బాలరాజ్ గౌడ్, పంజాల సదానంద గౌడ్, బుర్ర దేవేందర్ గౌడ్, ఏపూరి లక్ష్మణ్ గౌడ్, మెరుగు ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పూజారి మల్లికార్జున్ గౌడ్, పల్లె రంగయ్య గౌడ్ పాల్గొన్నారు. ఎక్సైజ్ శాఖ సిబ్బంది, సేఫ్టీ కిట్ సరఫరా సంస్థ ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

## సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కీర్తిశేషులు దగ్గుల రఘుపతి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





ఖమ్మం జిల్లా/తల్లాడ టౌన్ /జులై /23 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి మల్లు విక్రమార్క గురువారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తల్లాడ పట్టణానికి చెందిన తల్లాడ మండలం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ, కీర్తిశేషులు దగ్గుల రఘుపతి రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తల్లాడ లోని వారి నివసానికి వెళ్లి రఘుపతి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రఘుపతి రెడ్డి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తల్లాడ మండలంలో కాంగ్రెస్ పార్టీ మంచి నాయకున్ని కోల్పోయింది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ , మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు , గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయ నాగేశ్వరరావు , తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి , వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాప సుధాకర్ , దీవెల బాబు , మల్లావరం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ ,ఎస్టీ సెల్ నాయకులు అంజయ్య , కోసూరి వెంకటేశ్వరరావు , మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు నెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట కార్యాచరణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం జిల్లా /స్టాఫ్ రిపోర్టర్ /జూలై 23 (అక్షరం న్యూస్)

రాష్ట్రంలో నెలకొన్న 'ఎల్ నినో' తీవ్ర వాతావరణ పరిస్థితుల వల్ల ఖమ్మం జిల్లా ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కొకుండా పటిష్ట కార్యాచరణ చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ దిశగా ప్రజా ప్రభుత్వం అత్యంత కీలకమైన అడుగు వేసింది. జిల్లావాసులకు ఎలాంటి తాగు నీటి ఇబ్బందులు రాకుండా చూడాలని గత సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన ఆదేశాల మేరకు యంత్రాంగం వేగంగా స్పందించి చర్యలు చేపట్టింది.



### వేగంగా నీటి తరలింపు

?భద్రాచలం వద్ద ఉన్న దుమ్ముగూడెం నుంచి రాజీవ్ కాలువ ద్వారా గోదావరి వెనుక జలాలను నాగార్జునసాగర్ ( ఎన్ ఎస్ పి) మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా నేరుగా వైరా చెరువుకు తరలిస్తున్నారు.?క్షేత్రస్థాయిలో డిప్యూటీ సీఎం పరిశీలన..?గురువారం నాడు ఎన్ఎస్పీ మెయిన్ బ్రాంచ్ కాలువకు వేగంగా వస్తున్న గోదావరి జలాలను డిప్యూటీ సీఎం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీటి ప్రవాహాన్ని, తరలింపు ప్రక్రియను సమీక్షించిన ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ప్రధాన చెరువులను ఈ గోదావరి జలాలతో త్వరితగతిన నింపాలని ఆదేశించారు.

### నీటి ఎద్దడికి తావులేకుండా జాగ్రత్తలు

ఎల్ నినో ప్రభావం ఎంత ఉన్నప్పటికీ, జిల్లాలో

ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.?ప్రజలకు ఊరట ఎల్ నినో ముప్పు పొంచి ఉన్న వేళ, సాగర్ మెయిన్ బ్రాంచ్ ద్వారా గోదావరి జలాలు వైరా చెరువుకు చేరుతుండటంతో ఖమ్మం జిల్లా ప్రజలకు పెద్ద ఊరట లభించినట్లయింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాస చారి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ గుండెచప్పుడు సింగరేణి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..









- సింగరేణితో తెలంగాణ ప్రజలది భావోద్వేగ బంధం..
- ప్రైవేటు పోటీని తట్టుకునేలా ఉత్పత్తి వ్యయం తగ్గించాలి..
- సత్తుపల్లి ఓసి లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



### మల్లు క్షేత్రస్థాయి పరిశీలన..

ఖమ్మం జిల్లా/సత్తుపల్లి జూలై 23 (అక్షరం న్యూస్)

పోటీ ప్రపంచంలో సింగరేణి క్యాలరీస్ సంస్థను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వ్యాపార విస్తరణ ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సింగరేణి తెలంగాణకు ఆత్మలాంటిది.. కార్మికులు, ప్రజలతో 130 ఏళ్ల చరిత్రకలిగిన సింగరేణితో భావోద్వేగ అనుబంధం ఉందని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థను కాపాడుకోవడమే కాకుండా, రాబోయే తరాలకు లాభదాయకంగా అందించడం మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. గురువారం సత్తుపల్లిలోని సింగరేణి ఒపెన్ కాస్ట్ బొగ్గుగనిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిశీలించారు. గనిలో బొగ్గు లభ్యత, పరిమాణం, బొగ్గు క్వాలటీని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుతో పాటుగా

ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, జెన్ కో సీఎండీ హరీష్, సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రూ, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, మాలోత్ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మీడియాతో మాట్లాడుతూ మైనింగ్ నిర్వహణలో పాటిస్తున్న పద్ధతులు, ఎదురవుతున్న సవాళ్లు, భవిష్యత్తు ప్రణాళికలను ప్రత్యక్షంగా చూడటానికే క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. ఓవర్ బర్డెన్ అనేది మైనింగ్ లో బయటకు తీసే మట్టి, రాతి వ్యర్థం. బొగ్గు (జఝశ్రీ) అనేది సింగరేణికి ప్రధాన రాబడి తెచ్చే అత్యంత విలువైన వనరుగా ఆయన అన్నారు. కాంట్రాక్టర్లకు ఓబి తీసినా, బొగ్గు తీసినా వాల్యూమ్ ప్రకారమే బిల్లులు వస్తాయి కాబట్టి వారి దృష్టిలో రెండూ ఒక్కటే అనిపించవచ్చుని, సింగరేణి యాజమాన్యానికి మాత్రం ఓవర్ బర్డెన్, బొగ్గు మధ్య ఉన్న వ్యత్యాసం చాలా స్పష్టంగా తెలిసి ఉండాలన్నారు. ఫేస్ వద్ద బ్లాస్టింగ్ జరిపి, లోడింగ్ చేసే సమయంలో బొగ్గులో ఓవర్ బర్డెన్ మట్టి, రాళ్ళు కలవకుండా చూడాలన్నారు. ప్రతీ షావల్ దగ్గర, ప్రతీ లోడింగ్ పాయింట్ దగ్గర మన అధికారులు ఉండి కంటిన్యూయస్ మానిటరింగ్ చేయాలన్నారు. నాణ్యత లేని బొగ్గును రవాణా చేయడం వల్ల అనవసరమైన ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు పెరగడమే కాకుండా, థర్మల్ పవర్ ప్లాంట్లలో ప్రొడక్షన్ తగ్గిపోయి ట్రిప్ అవుతాయని అన్నారు. కల్తీ లేని నాణ్యమైన బొగ్గును మాత్రమే జెన్ కోకు ఇతర కస్టమర్లకు సరఫరా చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఒకప్పుడు బొగ్గు రంగంలో ఏకఛత్రాధిపత్యం ఉండేదని, ఈ రోజు పరిస్థితి మారిందని అన్నారు. మార్కెట్‌లో ప్రైవేటు సంస్థలు పోటీకి వస్తున్నాయని, విదేశాల నుంచి 'ఇంపోర్టెడ్ కోల్' వస్తోందన్నారు. ఈ కాంపిటీటివ్ మార్కెట్ లో సింగరేణి నిలబడాలంటే అత్యంత నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలన్నారు. అంతేకాక బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించడం ముఖ్యమని తెలిపారు.

గత పదేళ్ల కాలంలో కొత్త కోల్ బ్లాక్స్ వేలంలో సింగరేణి పాల్గొనకపోవడం వల్ల చాలా అవకాశాలను కోల్పోయామని డిప్యూటీ సీఎం అన్నారు.



ఒక కోల్ బ్లాక్ వేలంలో దక్కించుకుని, అక్కడ భూసేకరణ, అటవీ అనుమతులు సాధించి మైనింగ్ ప్రారంభించడానికి కనీసం 7 నుంచి 8 ఏళ్ల సమయం పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కనీసం 10 ఏళ్ల ముందస్తు ప్రణాళికతో పని చేయాలని అన్నారు. రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ఎంత పెరుగుతుంది? దానికి ఎంత బొగ్గు అవసరం? అనేదానిపై సింగరేణి యాజమాన్యం - జెన్ కో యాజమాన్యం కలిసి కూర్చుని ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాడిచర్ల-2, నైని వంటి బ్లాక్‌లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, ఫారెస్ట్ అనుమతుల సమస్యలను వేగంగా పరిష్కరించామని అన్నారు. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా జరిగే నూతన కోల్ బ్లాక్స్ వేలంలో సింగరేణి పాల్గొనేలా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు.

ప్రపంచం మొత్తం ఈ రోజు గ్రీన్ ఎనర్జీ వైపు వెళ్తోంది. సింగరేణి కూడా కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా సోలార్ ఎనర్జీ రంగంలోకి వేగంగా అడుగులు వేయాలన్నారు. భవిష్యత్తులో థర్మల్ పవర్‌కు ప్రత్యామ్నాయంగా సోలార్, పంప్డ్ స్టోరేజ్, హైడ్రోజన్, న్యూక్లియర్ ఎనర్జీ వాడకం పెరుగుతుందని అన్నారు. దీనికి అనుగుణంగా సింగరేణి సోలార్ పవర్ ఉత్పత్తిపై మరింత దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. మైనింగ్ రంగంలో సింగరేణి సంస్థకున్న అపారమైన అనుభవం, నిపుణులైన సాంకేతిక శక్తి కేవలం బొగ్గుకే పరిమితం కాకూడదన్నారు. సెమీకండక్టర్లు, చిప్ తయారీకి అవసరమైన క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్ అన్వేషణ, మైనింగ్ ప్రక్రియలోకి సింగరేణి ప్రవేశించాలని ఆయన పిలుపునిచ్చారు. సింగరేణిని కాపాడుకుంటూ, లాభాల బాట పట్టిస్తూ, ప్రపంచ స్థాయిలో నిలబెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలైనా అందించడానికి సిద్ధంగా ఉందని డిప్యూటి సీఎం అన్నారు.

అధికారులు, ఇంజనీర్లు, కార్మికులు సమన్వయంతో పనిచేసి సింగరేణి ప్రభను మరింతగా వెలిగించాలని డిప్యూటీ సీఎం అన్నారు. అనంతరం కిష్టారం లో నిర్మించిన క్వార్టర్ల ను డిప్యూటీ సీఎం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సింగరేణి డైరెక్టర్లు ఎల్. వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, యం. తిరుమల రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## విశ్వనాథం అండ్ సన్స్ నుంచి కొత్త లుక్ విడుదల



కోలీవుడ్ స్టార్ హీరో సూర్యకు తమిళంతో పాటు తెలుగులోనూ భారీ అభిమాన వర్గం ఉంది. ఇటీవల విడుదలైన 'వీరభద్రుడు' సినిమాతో మాస్ హిట్ అందుకున్న ఆయన, ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి తెరకెక్కిస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సూర్య పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం విడుదల చేసిన కొత్త పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా బ్రౌన్ కలర్ సూట్‌లో సూర్య కనిపించిన స్టైలిష్ లుక్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. చాలా కాలం తర్వాత సూర్యను ఇలాంటి క్లాస్, వింటేజ్ స్టైల్‌లో చూడటం ఫ్యాన్స్‌కు ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోంది. ఈ పోస్టర్లతో సినిమాపై మరింత హైప్ పెంచిన మేకర్స్ మరో సర్‌ప్రైజ్ కూడా ప్రకటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన రావడంతో, ఈ కొత్త పాటపై కూడా అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం కుటుంబ భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలను కలగలిపిన కథతో తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. సూర్యను కొత్త కోణంలో చూపించే ఈ సినిమా ఆయన కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో సూర్య బర్త్‌డే పోస్టర్లు ట్రెండింగ్‌లో ఉండగా, సాయంత్రం విడుదల కానున్న రెండో సాంగ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## రణ్‌వీర్ ప్రళయ్‌లో దక్షిణాది బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ ?



బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న భారీ బ్జడెట్ చిత్రం 'ప్రళయ్'పై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి అంచ నాలు నెలకొన్నాయి. తాజా వార్త ఇప్పుడు మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా దక్షిణాది నటి కళ్యాణి ప్రియ దర్శన్ ఎంపికైనట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగు తోంది. కళ్యాణి ప్రియదర్శన్ ఇప్పటికే తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించారు. సహజమైన నటన, అందంతో యువతలో ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పరచుకున్న ఆమెకు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ అవకాశం దక్కబోతుందనే వార్త చర్చనీయాంశంగా మారింది. రణ్‌వీర్ సింగ్ వంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం రావడం ఆమె కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు.రణ్‌వీర్ సింగ్ తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు. అలాంటి హీరోతో కళ్యాణి జోడీ కట్టడం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో తెలుసుకోవాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా దక్షిణాది ప్రేక్షకుల్లో కూడా ఈ కాంబినేషన్‌పై చర్చ మొదలైంది. 'ప్రళయ్' చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. యాక్షన్ సీక్వెన్సులతో పాటు భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చే కథగా రూపొందుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో సినిమాను రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. కళ్యాణి ప్రియ దర్శన్ ఎంపికపై అధికారిక ప్రకటన రాకపోయినా, త్వరలోనే చిత్ర బృందం పూర్తితారాగణాన్ని ప్రకటించేఅవకాశం ఉందని సమాచారం.

## బోల్డ్ సన్నివేశాల్లో నటించలేను: కాజల్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ మరోసారి తన వ్యక్తిగత అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. సినిమాల్లో బికినీ, బోల్డ్ సన్నివేశాలు, రొమాంటిక్ సీన్స్‌పై ఇటీవల జరుగుతున్న చర్చల మధ్య ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా పెళ్లి తర్వాత హీరోయిన్లు గ్లామర్ పాత్రలు చేయడంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో కాజల్ స్పందించిన తీరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం 'ది ఇండియా స్టోరీ' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న కాజల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కెరీర్ ప్రారంభం నుంచే తాను బికినీ లేదా అతిగా బోల్డ్ సన్నివేశాల్లో నటించడానికి ఆసక్తి చూపలేదని తెలిపారు.

# జింబాబ్వేపై ఇండియా గ్రాండ్ విక్టరీ..



### వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర హాఫ్ సెంచరీ

జింబాబ్వేతో హరారే వేదికగా జరిగిన త్రీ-మ్యాచుల టి20 సిరీస్ లోని ఫస్ట్ మ్యాచ్ లో ఇండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి విన్నింగ్ ట్రాక్ ఎక్కింది. యంగ్ బ్యాటింగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగి ఇండియాకు ఈజీ విక్టరీ అందించాడు. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ కు దిగిన జింబాబ్వే భారత బౌలర్ల ధాటికి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 125 పరుగులు చేసింది. వెస్లీ మధ్వేరే (39) టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్ లకు రెండేసి వికెట్లు దక్కాయి. చిన్ని టార్గెట్ తో బరిలోకి దిగిన ఇండియా.. కకేవలం 13.2 ఓవర్లలోనే 3 వికెట్లకు 126 పరుగులు చేసింది. యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ (19 బంతుల్లో 50, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) తో ఇంటర్నేషనల్ కెరీర్ లో తొలి ఫిఫ్టీ నమోదు చేసి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబానికి రెండు వికెట్లు దక్కాయి. ఈ గ్రాండ్ విక్టరీతో ఎనిమిది మ్యాచుల తర్వాత ఫైనల్ గా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఖాతాలో ఒక సాలిడ్ విన్ పడింది. 126 రన్స్ ఛేజింగ్ ను ఇండియా పవర్ ఫుల్ గా స్టార్ట్ చేసింది. జింబాబ్వే పేసర్ ముజారబాని ఫస్ట్ ఓవర్ లోనే ఓపెనర్ అభిషేక్ శర్మను కేవలం 1 రన్ కే అవుట్ చేసి బిగ్ షాక్ ఇచ్చినప్పటికీ, వైభవ్ సూర్యవంశీ మాత్రం అస్సలు తగ్గలేదు. ఫోర్లు, సిక్సర్ల సునామీ సృష్టిస్తూ కేవలం 18 బంతుల్లోనే విధ్వంసకర హాఫ్ సెంచరీ మార్క్ క్రాస్ చేశాడు. ఈక్రమంలో ఇషాన్ కిషన్ (35) తో రెండో వికెట్ కు 45 పరుగులు జోడించాడు. అయితే ఫిఫ్టీ కంప్లీట్ చేసిన నెక్స్ట్ బాల్ కే వైభవ్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత శ్రేయస్ (28 నాటౌట్) చివరికంటా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. తెలుగుస్టార్ తిలక్ వర్మ (6 నాటౌట్) తో కలిసి తను నాటౌట్ గా నిలిచాడు. వైభవ్ టోర్నడో ఇన్నింగ్స్ తో అతను ఔటైనా, ఇండియా విక్టరీ టార్గెట్ కేవలం ఒక ఫార్మాలిటీగా మారిపోయింది. అంతకుముందు టాస్ గెలిచి ఫస్ట్ బౌలింగ్ ఎంచుకున్న ఇండియా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ డెసిషన్ ను బౌలర్లు పర్ఫెక్ట్ గా జస్టిఫై చేశారు. యంగ్ పేసర్లు మయాంక్ యాదవ్ (2/18), ప్రిన్స్ యాదవ్ (2/19) చెరో టూ వికెట్లు తీసి జింబాబ్వే బ్యాటింగ్ లైనప్ ను డిస్టర్బ్ చేశారు. ఇండియా బౌలర్ల పిన్ పాయింట్ లైన్ అండ్ లెంగ్త్ ధాటికి జింబాబ్వే చిన్న స్కోరు మాత్రమే మాత్రమే చేయగలిగింది. జింబాబ్వేను అతి తక్కువ స్కోరుకే పరిమితం చేయడంతోనే ఇండియా మ్యాచ్ లో కంప్లీట్ ఫేవరెట్ గా నిలిచింది. పవర్ ప్లే లోనే రన్ రేట్ ను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లిన వైభవ్ సూర్యవంశీ ఇన్నింగ్స్ మ్యాచ్ ఫలితాన్ని చాలా స్పీడ్ గా డిసైడ్ చేసింది. ఈ సాలిడ్ పర్ఫార్మెన్స్ తో త్రీ-మ్యాచుల సిరీస్ లో ఇండియా 1-0 తో లీడ్ సాధించింది. రెండో టీ20 శనివారం ఇదే వేదికపై జరుగుతుంది.

# రాజకీయ ఎంట్రీ ఆధారంగా రూపొందిన జననాయగన్




తమిళనాడు ముఖ్యమంత్రి, కథానాయకుడు విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్' తెలుగులో 'జన నాయకుడు' పేరుతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ మూవీ సమస్యలను దాటుకుని ఎట్టకేలకు విడుదలైంది. దళపతి వెట్రి కొండాన్ (విజయ్) ఓ ఖైదీగా జైలు జీవితాన్ని గడుపుతుంటాడు. ఓ వ్యాపారవేత్తని అంతం చేయడానికి జైలుపై పడిన ముఠాని ఎదురించి నిజాయతీ కలిగిన జైలు అధికారి (గౌతమ్ మేనన్) దృష్టిని ఆకర్షిస్తాడు. ఆ అధికారి సాయంతో ఆగస్టు 15న క్షమాభిక్ష కింద బయటకొస్తాడు వెట్రి. అంతలోనే ఆ అధికారి ఓ ప్రమాదంలో మరణిస్తాడు. దాంతో అతని కుమార్తె విజ్జి (మమిత బైజు)ని పెంచే బాధ్యతని వెట్రి తన భుజాన వేసుకుంటాడు. చిన్నప్పుడు తల్లి దారుణ హత్యని ప్రత్యక్షంగా చూసిన విజ్జి ప్రతి చిన్న విషయానికీ భయంతో వణికిపోతుం టుంది. ఆమెను ధైర్యవంతురాలిగా మార్చి, సైన్యంలో చేర్పించాలని నిర్ణయించు కుంటాడు. అందుకోసం శిక్షణ కూడా ఇప్పిస్తుంటాడు. ఇంతలో జాన్ హిమ్లర్ (బాబీ దేవోల్) విజ్జిని లక్ష్యంగా చేసుకుని ఆమెని అంతం చేయాలని తన ముఠాని పంపుతాడు. ఇంతకీ విజ్జిని జాన్ హిమ్లర్ లక్ష్యంగా చేసుకోవడానికి కారణమేమిటి? హిమ్లర్ ఎవరు? అతన్ని వెట్రి కొండాన్ ఎలా ఎదిరించాడు?విజ్జిలోని భయాన్ని పోగొట్టి ఆమెని ధైర్యవంతురాలిగా మార్చాడా?లేదా? విద్వేషాల్ని రగిలించడానికి పతకం వేసిన జాన్ హిమ్లర్ అసలు లక్ష్యమేమిటి?ఆయనకీ రాజకీయ నాయకుడు రోజా రంగస్వామి (ప్రకాశ్‌రాజ్)కీ మధ్య సంబంధం ఏమిటన్నది కథ. తెలుగులో విజయంతమైన 'భగవంత్ కేసరి' స్ఫూర్తితో రూపొందిన చిత్రమిది. ఇది మక్కీకి మక్కీ రీమేక్ కానప్పటికీ... ఆ కథలోని ఆత్మ, పాత్రలు పక్కాగా కనిపిస్తాయి. దాంతో తెలుగు ప్రేక్షకులకు అడుగడుగునా 'భగవంత్ కేసరి' సినిమానే గుర్తొస్తుంది.విజయ్ రాజకీయ అజెండా, మితిమీరిన వాణిజ్యాంశాల మధ్య కథలోని అసలు ఆత్మ నలిగిపోయింది. తమిళనాడు ఎన్నికలకు ముందు రూపొందిన ఈ సినిమా విజయ్ రాజకీయ ఆలోచనల్ని, అజెండాని మాత్రం పక్కాగా తెరపై ఆవిష్కరించింది. ఆయనకు రాజకీయంగా లబ్ది చేకూర్చే విషయాలు సినిమాలో అడుగడుగునా కనిపిస్తాయి. ఓ సన్నివేశంలో తమ్ముడూ... అంటూ విజయ్ చేతికి చెర్నాకోల అందిస్తారు ఎంజీఆర్.

శత్రువుల భరతం పట్టు అన్నట్టుగా! అవన్నీ విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ కార్యకర్తలకూ, ఆయన అభిమానులకూ నచ్చే విషయాలే.గుడ్ టచ్ బ్యాడ్ టచ్ నేపథ్యంలో తెలుగులో రూపొందించిన సన్నివేశాలు సినిమాకి ప్రధానబలం. అయితే 'జన నాయకుడు'లో ఆ సన్నివేశాలు అంత ప్రభావం చూపించవు. విజ్జి పాత్రలో చోటు చేసుకునే మార్పు మాత్రం తెలుగుకు దీటుగానే తమిళంలో రూపొం దింది. డ్యాన్సులతోనూ, పంచ్ డైలాగులతోనూ, మేనరిజమ్స్‌తోనూ విజయ్ అదరగొట్టారు. ముఖ్యంగా కచ్చేరీ పాటలో ఆయన వేసిన స్టెప్‌లు అభిమానులకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. విజ్జి పాత్రలో మమిత బైజు మంచి నటనని ప్రదర్శించారు. పతాక సన్నివేశాల్లో ఆమె చేసిన పోరాటాలు ఆకట్టుకుంటాయి. పూజా హెగ్డే పాత్ర పరిధి తక్కువే కానీ, ఆమె తెరపై హుందాగా కనిపించారు. బాబీ దేవోల్ పాత్రలో బలం ఉంది. ముఖ్యంగా ద్వితీయార్ధంలో ఆయన పాత్రలో చోటు చేసుకునే మార్పు మంచి డ్రామాని పండిస్తుంది. ప్రియమణి పాత్రలో మలుపు ఆకట్టుకుంటుంది. ప్రకాశ్‌రాజ్, నాజర్, గౌతమ్ మేనన్ పాత్రల పరిధికి తగ్గట్టుగా నటించారు.

## గంజాయి, మత్తు పదార్థాలపై మధిరలో ముమ్మర తనిఖీలు..

ఖమ్మం జిల్లా /మధిర జూలై 23 (అక్షరం న్యూస్)

డాగ్ స్క్వాడ్‌తో రంగంలోకి దిగిన పోలీసులు గంజాయి, మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు చేస్తే కఠిన చర్యలు

తప్పవు టౌన్ సీఐ డి.రమేష్







పట్టణంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వైరా ఏసిపి సారంగపాణి నేతృత్వంలో మధిర టౌన్ సీఐ డి.రమేష్,ఎన్ఐలు కిషోర్ కుమార్, నవిత, మరియు మధిర టౌన్ పోలీసులు గురువారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు.ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే రైల్వే స్టేషన్, బస్టాండ్, స్థానిక హోటళ్ళు, పాఠశాలల, కళాశాలల ఆవరణలో ఉన్నటువంటి పాన్ షాప్ లో చాయ్ కొట్లు, కొరియర్ సర్వీస్ స్టాక్ పాయింట్స్ అయిన అమెజాన్, ఫ్లిప్కార్ట్, తదితర ప్రాంతాలలో ప్రత్యేక డాగ్ స్క్వాడ్‌తో జల్లెడ పట్టారు.

ఈ సందర్భంగా సీఐ డి.రమేష్ మాట్లాడుతూ... మధిర పరిధిలో గంజాయి, డ్రగ్స్ లేదా ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేసినా, అమ్మకాలు జరిపినా, రవాణా చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పట్టణంలో అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు.ఈ తనిఖీల్లో ఖమ్మం నుంచి వచ్చిన స్పెషల్ నార్కోటిక్ డాగ్ ' పింకీ', డాగ్ హ్యాండ్లర్ రవి బృందంతో పాటు, మధిర టౌన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గంజాయి మత్తు పదార్థాల రవాణా, విక్రయం,వినియోగ సమాచారం తెలిసినచో వెంటనే ఈ క్రింది ఫోన్ నెంబర్లకి ఫోన్ చేయగలరు 8712659160 1908

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609